


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను


విశాఖపట్నం, ఆదివారం 26-06-2022 | VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 239 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## 27న జిల్లా శ్రీకాకుళం జిల్లాలో
# సీఎం జగన్ పర్యటన



శ్రీకాకుళం, (విజయభాను న్యూస్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 27న జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా సీఎం అదనపు పీఎస్ కె.నాగేశ్వరరెడ్డి టూర్ షెడ్యూల్‌ను వివరిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎం ఉదయం 9 గంటలకు ఆయన నివాసం నుంచి బయల్దేరి 9.20 గన్నవరం ఎయిర్‌పోర్టుకి చేరుతారు. 9.30 గంటలకు విమానంలో బయల్దేరి విశాఖపట్నంకి 10.15కు చేరుకుంటారు. 10.25కు హెలీకాప్టర్‌లో విశాఖపట్నం నుంచి బయలుదేరి 11గంటలకు శ్రీకాకుళం చేరుకుంటారు. 11 నుంచి 11.15 వరకు ప్రజలు, అధికారులతో మాట్లాడుతారు. ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఉన్న హెలీప్యాడ్ నుంచి బయల్దేరి కోడి రామ్మూర్తి స్టేడియానికి 11.25కు చేరుకుంటారు. 11.25 నుంచి 11.45 వరకు సభావేదికపైన అతిథుల ప్రసంగం ఉంటుంది. 11.45 నుంచి 11.55 వరకు సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడతారు. 11.55 నుంచి 12.40 వరకు సీఎం ప్రసంగిస్తారు. 12.40 నుంచి 12.45 రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అమ్మఒడి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేసేందుకు బటన్ నొక్కుతారు. 12.45కి బయలుదేరి ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద హెలీప్యాడ్‌కు చేరుకుంటారు.

మధ్యాహ్నం 1 గంటకు హెలీకాప్టర్‌లో బయల్దేరి 1.35కు విశాఖపట్నం చేరుకుంటారు. అనంతరం 1.45కు విశాఖపట్నం నుంచి విమానంలో బయలుదేరి గన్నవరం ఎయిర్‌పోర్టుకు 2.30గంటలకు చేరుకుంటారు. అనంతరం సీఎం నివాసానికి 2.40 గంటలకు చేరుకుంటారు.

## ద్రౌపదీ ముర్ము కు బీఎస్పీ మద్దతు

దిల్లీ: రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థి ద్రౌపదీ ముర్ము కు బీఎస్పీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు తమ నిర్ణయాన్ని పార్టీ అధినేత్రి మాయావతి శనివారం వెల్లడించారు. ఇలా విపక్ష దళాల్లో ఎన్‌డీయే అభ్యర్థికి మద్దతు తెలిపిన తొలి పార్టీ బీఎస్పీయే కావడం గమనార్హం. భాజపా కు మద్దతుగానో.. లేక ప్రతిపక్ష కూటమికి వ్యతిరేకంగానో తాము ఈ నిర్ణయం తీసుకోలేదని మాయావతి అన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలను, తమ ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకునే గిరిజన తెగకు చెందిన అభ్యర్థికి మద్దతివ్వాలని నిర్ణయించామన్నారు. మరోవైపు రాష్ట్రపతి అభ్యర్థిని తరువాయి 2లో..

# సీబీఐటి జాబ్‌మేళాలో దాదాపు 4500 మంది ఎంపిక

- ఇది చాలా గొప్ప విషయం, జాబ్‌మేళా నిరంతర ప్రక్రియ
- సీఎం వైయస్ జగన్ స్థిర సంకల్పం, లక్ష్యం
- సీబీఐటీ వద్ద ప్రెస్‌మీట్‌లో వి.విజయసాయిరెడ్డి వెల్లడి



వైయస్సార్ జిల్లా/చాపాడు మండలం (విజయభాను న్యూస్): అది ఎప్పటికీ మర్చిపోలేనిది జాబ్‌మేళా అనేది గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. ఉద్యోగాలు లేక బాధ పడుతున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం చూడాలన్నది సీఎంగారి లక్ష్యం. అందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇది నిరంతర ప్రక్రియ. ఇప్పుడు ఉద్యోగాలకు ఎంపికైన వారు, తమ జీవితంలో విద్యాభ్యాసం తర్వాత, రెండో దశకు వెళ్తున్నారు. కాబట్టి మీరంతా మిమ్మల్ని ఎంపిక చేసుకున్న కంపెనీలకు కృతజ్ఞత చూపాలి. అంకిత భావంతో పని చేయాలి. మీకు ఉద్యోగం వస్తే, మీ తల్లిదండ్రుల ముఖాల్లో ఎంతో సంతోషం కనిపిస్తుంది. అది ఎప్పటికీ మర్చిపోలేనిది.

**ఉన్నత స్థాయికి చేరాలి:**

మీరు ఉద్యోగానికి ఎంపిక కావడంతోనే నిల్చిపోకూడదు. మీ సామర్థ్యాన్ని ఇంకా పెంచుకోవాలి. బాగా పని చేసి, ఉన్నత స్థానానికి చేరుకోవాలి. మీ ప్రతిభ చూపితే ఇంకా గొప్ప అవకాశాలు వస్తాయి.

**కాబట్టి మీరు కష్టపడి పని చేయాలి.**

**కమ్యూనికేషన్ స్కిల్స్:**

వైయస్సార్ జిల్లాలో ఇవాళ్టి జాబ్‌మేళాకు 8364 తరువాయి 2లో..

## తెలుగు ప్రజల్లో ఒకడిగా ఉండటాన్ని గర్విస్తున్నా

మాతృభాషలోనే చదివి నేను ఈ స్థాయికి ఎదిగాను

: జస్టిస్ ఎన్వీ రమణ



న్యూజెర్సీ: తెలుగు ప్రజల్లో తానూ ఒకడిగా ఉండటాన్ని గర్విస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. తెలుగు కమ్యూనిటీ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో న్యూజెర్సీలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు పాల్గొన్నారు. మా తెలుగుతల్లికి మల్లెపూలదండతో కార్యక్రమం ప్రారంభమైందని.. తెలుగుతల్లి ముద్దుబిడ్డగా ఉన్న వారిని కలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

అమెరికాలో దాదాపు 7 లక్షల మంది తెలుగువారు ఉన్నారని.. ఎన్నో దశల్లో అనేక పరీక్షలు ఎదుర్కొని ముందుకు సాగుతున్నారన్నారు. మాతృభూమిని సొంత మనుషులను వదులుకొని ఇక్కడ ఉంటున్నారని పేర్కొన్నారు. ఆచార వ్యవహారాలకు పెద్దపీట వేస్తూ జీవితాన్ని గడుపుతున్నారని కొనియాడారు. మీ నిబద్ధత చూస్తుంటే తెలుగుజాతి భవిష్యత్తు సురక్షితమని విశ్వసిస్తున్నానని చెప్పారు.

పుట్టిన ఊరు, మట్టి వాసన గుబాళింపును నెమరు వేసుకోవాలని జస్టిస్ ఎన్వీ రమణ

# ప్లీనరీలో 'శ్రేణుల' కు దిశానిర్దేశం

- కష్టపడ్డ కార్యకర్తలకు పెద్ద పీట
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్



అచ్చుతాపురం, (విజయభాను న్యూస్): వచ్చే ఎన్నికలే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడమే వచ్చేనెలలో జరగనున్న రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశ ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ పేర్కొన్నారు. యలమంచిలి నియోజకవర్గ ప్లీనరీ సమావేశం శనివారం అచ్చుతాపురంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ కార్యకల శ్రమ, జగన్ కాయకష్ట మీద పార్టీ ఎదిగిందే తప్ప, ఏసాను భూతిని అడ్డు పెట్టుకొని పైకి రాలేదని ఆయన అన్నారు. వైసిపీ జెండా నీడలో మనమంతా ఎదిగామన్న వాస్తవాన్ని కార్య కర్త లు, నాయకులు గుర్తించాలని, తన వల్లే పార్టీ నడుస్తోందని యెవ్వరు భావించవద్దని మంత్రి అమర్ హితవు పలికారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసి, ఒంటరి పోరుతో జగన్ అధికారంలోకి. వచ్చారని ఆయన అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు తన హాయాంలో ప్రవేశపెట్టిన పథకం ఏ ఒకటైన జనానికి గుర్తుందా? అని అమర్ ప్రశ్నించారు.

బాబు పేరు చెడితే వెన్నుపోటు తప్ప జనానికి మరేదీ. గుర్తు రాదని ఆయన విమర్శించారు. జగన్ని జైలుకు పంపించాలని, సోనియాతో కలసి చంద్రబాబు కుట్రలు తరువాయి 2లో..

## చర్యలు తీసుకోకుండా సాక్షులను బెదిరిస్తున్నారు..

### డీజీపీకి చంద్రబాబు లేఖ



**అమరావతి,** (విజయభాను న్యూస్): చిత్తూరు మాజీ మేయర్ కటారి అనురాధ దంపతుల హత్య కేసు విచారణలో జాప్యం చేస్తున్నారని తెదేపా అధినేత చంద్రబాబు మండిపడ్డారు. జాప్యం లేకుండా నిందితులను శిక్షించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారన్నారు. బాధితుల వినతిపై చర్యలు తీసుకోకుండా సాక్షులను బెదిరిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి తరువాయి 2లో..






# ఏపీలో మహిళలకు మరింత రక్ష

- వేధింపుల కట్టడికి మహిళా కమిషన్ చొరవతో స్పందన
- ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అంతర్గత కమిటీల ఏర్పాటుకు ఉత్తర్వులు
- ఢిల్లీ మీడియా సమావేశంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వెల్లడి



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : మహిళా భద్రత విషయంలో ఏపీ ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తుందని ఆ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వెల్లడించారు. న్యూఢిల్లీలో శనివారం జాతీయ మహిళా కమిషన్ సెమినార్ కు హాజరైన వాసిరెడ్డి పద్మ ఏపీ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా తరువాయి 2లో..

# సీబీఐటి జాబ్‌మేళాలో దాదాపు 4500 మంది ఎంపిక



మంది హాజరైతే దాదాపు 4500 మంది ఎంపిక కావడం చాలా గొప్ప విషయం. మీ ఇంటర్వ్యూలు చూసినప్పుడు ఒకటి గమనించాం. మీరు 100 శాతం విజయం సాధించాలంటే, మీ కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంకా పెంచుకోవాలి. ఇప్పుడు బాగా లేదని అనడం లేదు. అయితే మీరు చెప్పాలనుకునేది ఇంకా విశ్వాసంతో చెప్పాలి. అప్పుడే మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వారికి మీపై నమ్మకం ఏర్పడుతుంది.

**అదే లక్ష్యం. అందుకే..:**

జాబ్‌మేళా అనేది నిరంతం కొనసాగుతుంది. రాబోయే రోజుల్లో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహిస్తాం. నిరుద్యోగ సమస్యను పారదోలాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రం నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించాలి. ప్రపంచంలో మన వాళ్లు ఎక్కడ పని చేసినా, తమను తాము ప్రూవ్ చేసుకోవాలి. ఒక్క భారత్‌లోనే కాకుండా, ప్రపంచంలోని పలు దేశాల్లో కూడా మన విద్యార్థులు ఉద్యోగాలు సాధించాలి. వాటిలో సక్సెస్ కావాలి.

**జాబ్ రాని వారు నిరుత్సాహపడొద్దు: వైయస్ అవినాష్‌రెడ్డి. ఎంపీ.**

ఇవాళ సీబీఐటీలో జాబ్‌మేళాకు మొత్తం 8364 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 3347 మంది ఎంపికయ్యారు. ఇంకా 1234 మంది షార్ట్‌లిస్ట్ అయ్యారు. వారికి మరో రౌండ్ ఇంటర్వ్యూ ఉంటుంది. వారిలో కూడా చాలా మంది ఎంపికయ్యే వీలుంది. ఇవాళ ఎంపికైన వారిలో 434 మందికి ఇప్పుడు ఆఫర్ లెటర్లు ఇస్తున్నాం. మిగిలిన వారందరికీ వారం రోజుల్లో ఈమెయిల్ ద్వారా ఆఫర్ లెటర్లు పంపిస్తాం. ఇవాళ ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థుల్లో దాదాపు 50 శాతం మందికి ఉద్యోగాలు వచ్చాయి. మిగిలిన వారు నిరుత్సాహప్రడొద్దు. మీకు కూడా ఉద్యోగాలు వచ్చే వరకు ప్రయత్నం చేస్తాం. ఇప్పటికే తిరుపతి, గుంటూరు, విశాఖలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తే 350 కంపెనీలు పాల్గొన్నాయి. 40,243 ఉద్యోగాలు ఇచ్చాం. మూడు దశల్లో నిర్వహించిన జాబ్ మేళా ఇప్పుడు ముఖ్యమంత్రిగారి సొంత జిల్లాలో ప్రొద్దుటూరులో నాలుగో దశలో మెగా జాబ్‌మేళా నిర్వహించాం. ఇందులో 120 కంపెనీలు పాల్గొనగా, ఉద్యోగాలు కల్పించాం. స్తామనే మంచి సంకల్పంలో నిర్వహించబోతున్నాం. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, సేవా రంగం.. ఈ మూడు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందాలి. ఆ దిశలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. యువతకు ఎప్పుడైతే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామో వాళ్ల ఆలోచనలు వేరేరకంగా వెళ్లకుండా ఉద్యోగంపై దృష్టి పెట్టి రాష్ట్రంతో పాటు కుటుంబ అభివృద్ధికి ఉపయోగపడతారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది అత్యంత ప్రాధాన్యమైన విషయం.

ఉన్న ఉద్యోగాలు తీసేసిన చరిత్ర బాబు ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు మేము నిర్వహిస్తున్న జాబ్ మేళాను విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వంతో కంపేర్ చేసుకుంటే 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఇంచుమించు 60 ప్రభుత్వ రంగ సంస్థలును మూసేశారు. ఉద్యోగాలు ఇచ్చేది కాకుండా... తీసేసిన ప్రభుత్వం చంద్రబాబుది.

అదే ఈ మూడేళ్ల కాలంలో గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్బీకేలు, వాలంటీర్ వ్యవస్థలో మొత్తం 4లక్షల 50వేల ఉద్యోగాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు కల్పించారు. ఇవి కాకుండా వైద్యరంగంలో 30వేలు ఉద్యోగాలు కల్పించారు. రాబోయే కాలంలో పోలీస్ శాఖలో ఉద్యోగాలు కల్పిస్తున్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వోలో విలీనం చేశారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే ఇంచుమించు 5లక్షల ఉద్యోగాలను కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డిగారి ప్రభుత్వానికి దక్కుతుంది. దానికి విరుద్ధంగా చంద్రబాబు తన 14ఏళ్ల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి, ఉద్యోగాలను కల్పించడంపోయి, ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిన ఘనత దేశంలో ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది.. తన హయాంలో ఒక్క జాబ్ మేళా అయినా నిర్వహించాడా అని తనను తాను ప్రశ్నించుకుంటే మా ప్రభుత్వాన్ని విమర్శించడు.

ఉద్యోగాలు కల్పిస్తున్న వైయస్సార్ సీపీ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు చంద్రబాబుకు లేదు. అందుకే చంద్రబాబును అభినవ పులకేశిగా అభివర్ణించాలి. అలాంటి వ్యక్తిని నమ్మవద్దని సూచిస్తున్నాం. రాష్ట్రంలో చదువుకున్న ప్రతి ఒక్క నిరుద్యోగికి, విద్యార్థిని, విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేవరకూ ఈ జాబ్ మేళా ప్రక్రియ కొనసాగుతుంది. కరోనా సమయంలో, రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నా ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను విస్మరించకుండా వాటిని కొనసాగిస్తూ ఉద్యోగ అవకాశాలను కల్పించడం చాలా గొప్ప విషయం.

ఈమధ్యకాలంలో నారా లోకేష్ ఏదేదో మాట్లాడుతున్నాడు. అతడు చదవిన చదువు ఏంటి? నిజంగానే చదివాడా? అయిదేళ్లు మంత్రిగా పనిచేసి, మంగళగిరి నియోజకవర్గంలో ఓడిపోయిన వ్యక్తి. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించడానికి అర్హుడా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం. యుద్ధ వీరులో, యుద్ధం చేసి గెలిచినవాళ్లో సవాల్ చేస్తే బాగుంటుంది. పప్పు తిని పడుకునే వ్యక్తి సవాల్ చేయడం సరికాదు.

ఎవరైతే ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారో వారంతా ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్నవాళ్లు మాత్రమే కాకుండా రిజిస్ట్రేషన్ చేసుకోనివాళ్లు కూడా ఈ మేళాలో పాల్గొనవచ్చు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. ఇంటర్వ్యూ జరిగినప్పుడు అధైర్యపడకుండా వాళ్లకు తెలిసింది చెబితే తప్పకుండా ఉద్యోగాలు వస్తాయి. ఎవరైతే ఎంపిక కాలేదో వారికి స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు.

రెండేళ్లలో నిరుద్యోగ సమస్య అనేదే రాష్ట్రంలో లేకుండా చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. ముఖ్యమంత్రిగారి ఆశయాన్ని తప్పకుండా సాధించి తీరతాం.

# జిల్లాకు ఇద్దరు అచ్చోసిన ఆంబోతుల్ని బాబు వదిలాడు

- ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం తాగుబోతు అయ్యన్నపాత్రుడు
- ఆంబోతు అయ్యన్న ఎప్పుడూ గంజాయి, మద్యం మత్తులోనే ఉంటాడు
- నోరు అదుపులో పెట్టుకోకపోతే.. మహిళలే మీకు తగిన శాస్తి చేస్తారు
- మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ నాయకుడు చెంగల వెంకట్రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): జిల్లాపై ఇద్దరు అచ్చోసిన ఆంబోతులను బాబు వదిలారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెంగల వెంకట్రావు ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ

ఆంబోతు అయ్యన్న ఎప్పుడూ గంజాయి, మద్యం మత్తులోనే

- రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. అయినా ప్రభుత్వంపై టీడీపీ విమర్శలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలలో ఎక్కడైనా తప్పులు జరిగితే ప్రతిపక్షంగా వాటిని ఎత్తిచూపండి. అలాకాకుండా, టీడీపీ నేతలు ఇష్టానుసారంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు, విజయసాయిరెడ్డిగారి మీద, మంత్రులపై నోర్లు పారేసుకుంటున్నారు. ఇదంతా చంద్రబాబు ఒక ప్లాన్ ప్రకారం కుట్ర చేస్తున్నాడు. చంద్రబాబు నాయుడు ఒక నొటోరియస్ క్రిమినల్. అలాంటి వ్యక్తి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యం. చంద్రబాబు రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఇద్దరు, ముగ్గురు అచ్చోసిన ఆంబోతులను ముద్రవేసి వదిలివేశారు. నర్సీపట్నంలో ఒక తాగుబోతు, గంజాయి బ్రోకర్ ను జనం మీదకు వదిలాడు, ఆ ఆంబోతు అయ్యన్న ఎప్పుడూ మద్యం, గంజాయి మత్తులోనే ఉంటాడు... నోటికొచ్చిన బూతులన్నీ మాట్లాడుతుంటాడు. వాటిని చూసి చంద్రబాబు శునకానందం పొందుతాడు.

- తాగుబోతు అయ్యన్న ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం. ప్రజలకు ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా ఉండాలి. అయ్యన్న ఇంటి గోడ కూల్చివేత విషయానికి వస్తే... ఆక్రమించిన స్థలం ఎంతనేది సర్వే జరిగితే కదా, రెండు సెంట్లో, ఇరవై సెంట్లో తెలిసేది. జాయింట్ సర్వేకు ఒప్పుకుని మళ్లీ కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకోవడం ఏంటి? మరి, నర్సీపట్నం పిల్లి ఎక్కడ నక్కింది? బయటకు వస్తే తేల్చుకుందాం.

దళితులు, బీసీల గురించి మాట్లాడే అర్హత టీడీపీకి లేదు

- ఆక్రమణ నేపథ్యంలో, చట్ట ప్రకారం ఆక్రమణ తొలగిస్తే.. అయ్యన్న పాత్రుడు తన భార్య ద్వారా బీసీ కార్డును తెరమీదకు తేవడం సిగ్గుచేటు. ఎవరు తప్పు చేసినా చట్టం దృష్టిలో అందరూ సమానమే. దళిత కుటుంబంలో పుట్టిన నేను అయినా, ఏదైనా లూటీ చేస్తే మినహాయింపు ఇస్తారా? దళితులు, బీసీలు గురించి మాట్లాడే అర్హత తెలుగుదేశం పార్టీకి లేదు. చంద్రబాబు నాయుడు ఏనాడు అయినా ఒక దళితుడిని హోంమంత్రిని చేసిన సందర్భాలు ఉన్నాయా? అదే ముఖ్యమంత్రి జగన్ గారు, రాష్ట్రంలో సామాజిక విప్లవం తెస్తూ.. వాలంటీర్ నుంచి కేబినెట్ వరకు బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు పెద్దపీట వేశారు. హోంమంత్రి పదవులు కూడా ఎస్సీలకు, అందులోనూ మహిళలకు కట్టబెట్టారు. జగన్ మోహన్ రెడ్డిగారికి బీసీలంతా మద్దతు ఇస్తున్నారని మీరు బీసీ కార్డు తెరమీదకు తెస్తారా?. సామాజిక న్యాయంపై బహిరంగ చర్చకు మేం సిద్ధం.

- నీ కొడుకును ఎంపీని చేయాలి, నువ్వు ఎమ్మెల్యే అయిపోవాలి. దానికి చంద్రబాబు నాయుడు ఒప్పుకోవడం లేదు. నీ కొడుకు ఒక డ్రగ్సిస్ట్. ఇక నీ వ్యక్తిగత విషయాల గురించి మాకు అనవసరం. అలాంటి నువ్వు మా ప్రభుత్వంపై విమర్శలా? మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా నీతి నిజాయితీగా పరిపాలన చేస్తుంటే ఇష్టానుసారంగా మాట్లాడటం తగదు. గతంలో విశాఖలో మా పార్టీకి చెందిన ఒక వ్యక్తిపై భూ

ఆక్రమణ ఆరోపణలు వస్తే అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన పార్టీ వైయస్సార్‌సీపీ అన్నారు.

విశాఖలో భూకబ్జాలపై బహిరంగ చర్చకు సిద్ధమా?

- ఒక పార్టీకి మహిళా అధ్యక్షురాలు అంటే ఉత్తమ విలువలు ఉన్నవారిని చేయాలి. అప్పుడే ప్రజలకు మంచి జరుగుతుంది. పనికిమాలిన ఆ మహిళ మా ముఖ్యమంత్రిగారిని, వాళ్ల కుటుంబసభ్యులపై ఇష్టానుసారంగా నోరు పారేసుకుంటోంది. నేను కూడా ఒక దళితుడినే, నీ గురించి మేము మాట్లాడలేమా? నువ్వు చేసిన అవినీతి, దందాలకు గత ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఇవ్వలేదు. ప్రభుత్వ భూమినే ప్రభుత్వంతో కొనిపించి రూ.80లక్షలు కొట్టేసింది నిజం కాదా? దాంట్లో నీకు కమిషన్ ముట్టింది వాస్తవం అవునా, కాదా? ల్యాండ్ ఎక్విజేషన్ జరిగితే నీ బినామీలను అడ్డుపెట్టుకుని ఎన్నికోట్లు దండుకున్నావు అనిత. ఉపాధి హామీ పథకంలో కోట్లాది రూపాయిలు మంజూరు చేయించుకుని ఎన్నికోట్లు మింగేశావు అనిత...? వీటన్నిటిపైనా విచారణ జరిపితే.. జైలుకు వెళ్ళాల్సి ఉంటుంది.

- ముఖ్యమంత్రిగారు మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. దిశ చట్టంపై కూడా అవాకులు చెవాకులా?. ఇష్టానుసారంగా నోరుపారేసుకుంటే మహిళలే అనితకు దేహశుద్ధి చేస్తారని హెచ్చరిస్తున్నాం.

అరగుండు వెధవ అయ్యన్న: పార్టీ ఎస్సీ విభాగం నాయకురాలు రోజా రాణి

- గంజాయి వ్యాపారం అంటే అయ్యన్నపాత్రుడు.. అయ్యన్నపాత్రుడు అంటే గంజాయి.

- టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత, నర్సీపట్నం అరగుండు వెధవ అయ్యన్నపాత్రుడు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. మహిళలను గౌరవం ఇవ్వలేనివాళ్లు వెధవలతో సమానం. గంజాయి, మద్యం తాగి పార్టీ వేదికల మీద నోరు పారేసుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్న సిగ్గూ, శరం కూడా అయ్యన్నపాత్రుడికి లేదు.

సుపరిపాలన చేసే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారి పేరు, విజయసాయి రెడ్డిగారి పేరు ఎత్తే అర్హత కూడా మీకు లేదు. అయ్యన్నా.. ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకోకపోతే మహిళలే నీకు తగిన శాస్తి చేస్తారన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ప్లీనరీలో 'శ్రేణుల' కు దిశానిర్దేశం

పన్నినా, జగన్ మొక్క ఓని ధైర్యంతో జనాల మధ్యకు వెళ్ళి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. వచ్చే రెండు నెలల్లో సీఎం జగన్ అచ్చుతాపురం ప్రాంతానికి రానున్నారని, ఇక్కడ సుమారు రెండు వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న కర్మగారాలకు ఆయన శంకుస్థాపన చేస్తారని అమర్ చెప్పారు.

పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే, ధర్మశ్రీ మాట్లాడుతూ గుడివాడ గురునాధరావు ను, అమర్ నాథ్ లో చూస్తున్నామని, అనకాపల్లి నియోజకవర్గంలో వారి కుటుంబానికి ప్రత్యేక స్థానం వుందని అన్నారు.అర్హత వున్న వాళ్లకు పథకాలు ఇచ్చారని, అందులో ఎటువంటి అవినీతి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు.

ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గానికి ఈ మూడేళ్లలో 831 కోట్ల విలువైన పథకాలు అందాయని చెప్పారు. గడప గడపకూ వైసిపి కార్యకర్తలు వెళుతుంటే ప్రజలు చిరు నవ్వుతో స్వాగతం పలుకుతున్నారని ఆయన చెప్పారు. ఈ సమువేశంలో డి సి సి బి మాజీ చైర్మన్ సుకుమార వర్మ ఎం.పి. సత్యవతి, సతీష్ వర్మ, బొడేటిప్రసాద్, తదితరులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

# చర్యలు తీసుకోకుండా సాక్షులను బెదిరిస్తున్నారు..

చంద్రబాబు లేఖ రాశారు. "ఈ కేసులో కీలక సాక్షి అయిన సతీష్ వివరాల కోసం ప్రసన్న అనే వ్యక్తిని వేధించారు. ప్రసన్న సోదరుడు పూర్ణ ఇంటిపైనా దాడి చేశారు. పూర్ణ ఇంట్లో గంజాయి ఉందంటూ అక్రమ కేసు పెట్టి అరెస్టు చేశారు. అడ్డుకున్న మాజీ మేయర్ హేమలతతో దారుణంగా వ్యవహరించారు. పోలీసుల చర్యలను నిరసిస్తూ నిలబడినందుకు హేమలతపై పోలీసు జీపు ఎక్కించారు. తీవ్ర గాయాలతో హేమలత ఆస్పత్రి పాలయ్యారు. పోలీసు జీపు డ్రైవర్‌పై దాడి జరిగిందని ఆయన్నూ ఆస్పత్రిలో చేర్చారు. పూర్ణపై అక్రమ కేసు బనాయించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. హేమలతపై దారుణంగా జీపు ఎక్కించి, బెదిరింపులకు పాల్పడుతున్న స్థానిక పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారుల చర్యలు ఉండాలి" అని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.

# ఏపీలో మహిళలకు మరింత రక్ష

కమిషన్ చొరవతో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు (ఐసీసీ) ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేయడం సంతోషకరమన్నారు. మహిళా కమిషన్

ఏడాది కార్యచరణ 'సబల'లో భాగంగా మహిళలపై లైంగిక వేధింపులు - పరిష్కారాల అజెండాగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ సదస్సులు నిర్వహించుచున్నారు. ఆయా వేదిల నుంచి తయారు చేసి సమర్పించిన నివేదిక నేపథ్యంలో ఏపీ సర్కారు తక్షణమే స్పందించడంపై వాసిరెడ్డి పద్మ ఏపీ సర్కారుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ రాష్ట్రంలో మహిళల భద్రతకు చేపట్టిన కార్యచరణ ప్రణాళికను జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రేఖాశర్మకు నివేదించామన్నారు. పదిమందికి మించి మహిళలు పనిచేసే చోట అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు తప్పనిసరని.. మహిళా కమిషన్ పర్యవేక్షిస్తుందన్నారు.

అదేవిధంగా స్థానిక ఫిర్యాదుల కమిటీల ఏర్పాటు పై కూడా జిల్లా కలెక్టర్లతో సమీక్షిస్తామని వాసిరెడ్డి పద్మ తెలిపారు. అక్రమరవాణా నిరోధానికి పోలీసు శాఖ సమన్వయంతో మహిళా కమిషన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు.

# తెలుగు ప్రజల్లో ఒకడిగా ఉండటాన్ని గర్విస్తున్నా

వెల్లడించారు.

**మాతృభాషలోనే చదివి నేను ఈ స్థాయికి ఎదిగాను**

"మాతృభాషలోనే చదివి నేను ఈ స్థాయికి ఎదిగాను. లా మాత్రమే ఆంగ్ల మాధ్యమంలో చదివా. మన భాష, సంస్కృతలి మరచిపోతే జాతి అంతరించిపోయే ప్రమాదం ఉంది. తెలుగు భాష కోసం ఉద్యమం చేయాల్సిన దుస్థితి రావడం బాధగా ఉంది. మాతృభాషలో చదివితే ఉద్యోగాలు రావనేది కేవలం అపోహ మాత్రమే. నేను మాతృభాషలో చదివి ఈ స్థాయికి వచ్చాననేది మర్చిపోవద్దు. జాషువా, దాశరథి, శ్రీశ్రీ వంటి మహానుభావులు వెలకట్టలేని సంపద ఇచ్చారు. తెలుగు కళారంగాన్ని ప్రభావితం చేసిన ఎన్టీఆర్ శతజయంతి ప్రారంభమైంది. ఎన్టీఆర్, ఘంటశాల ఉచ్ఛారణ మా తరానికి అలవడింది. ఈ సందర్భంగా వారికి నివాళి ఘటిస్తున్నా. అమెరికాలో తెలుగువారు సంపద సృష్టిస్తున్నారని చెప్తుండడం గర్వకారణం. తెలుగు అనేది కేవలం భాష కాదు.. జీవన విధానం. మాతృభాష, మాతృభూమిలో ఉన్న ప్రేమను ఆస్వాదించాలి. మన భాషతో పాటు పరాయి భాషనూ గౌరవించాలి. మాతృభాష, మాతృమూర్తిని పూజించడం ఒక ప్రత్యేకత. అమ్మభాషలోని తియ్యదనాన్ని అనుభవించాల్సిందే.. మాటల్లో చెప్పలేం. ఇంట్లో పిల్లలతో పెద్దలు తెలుగులో మాట్లాడాలని కోరుతున్నా. తెలుగు సదస్సులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి" అని సీజేఐ కోరారు.

# ద్రౌపదీ ముర్ము కు బీఎస్పీ మద్దతు

ఎంపిక చేసే సమయంలో ప్రతిపక్ష కూటమి తమని సంప్రదించలేదని మాయావతి తెలిపారు. దీనిపై అసహనం వ్యక్తం చేసిన ఆమె మమతా బెనర్జీ కొన్ని ఎంపిక చేసుకున్న పార్టీలనే పిలిచారని పేర్కొన్నారు. ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కూడా అభ్యర్థి ఎంపికపై తమను సంప్రదించలేదని చెప్పుకొచ్చారు. "దళితుల చేతుల్లో నాయకత్వం ఉన్న ఏకైక జాతీయ పార్టీ బీఎస్పీ. మేం భాజపా లేదా కాంగ్రెస్‌ను అనుసరించేవాళ్లం కాదు. పారిశ్రామికవేత్తలతోనూ చేతులు కలపలేదు. మేం ఎప్పుడూ అణగారిన వర్గాలకు మేలు చేసే నిర్ణయాలే తీసుకుంటాం. ఏ పార్టీయైనా అలాంటి వర్గాలకు మద్దతుగా నిర్ణయాలు తీసుకుంటే పర్యవసనాలను పక్కనబెట్టి వారి వెంట నిలుస్తాం" అని మాయావతి అన్నారు. ఎన్డీయే తరపున రాష్ట్రపతి అభ్యర్థిగా ద్రౌపదీ ముర్ము నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, భాజపా అధ్యక్షుడు జె.పి.నడ్డా, ఆ పార్టీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే కూటమి సభ్యులు పాల్గొన్నారు. ఈ ఎన్నికను కూటమి ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నామినేషన్ల సమయంలోనే ప్రత్యర్థులకు తన సంఖ్యాబలాన్ని చాటిచెప్పే ప్రయత్నం చేసింది. ద్రౌపదీ ముర్ముకు 60 శాతానికిపైగా ఓట్లు వస్తాయని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ధీమా వ్యక్తంచేశారు. ఎన్డీయే మిత్రపక్షాలతోపాటు, బయటినుంచి బీజేడీ, వైకాపా, ఇతర పార్టీలూ మద్దతిస్తున్న నేపథ్యంలో ఈ మైలురాయిని దాటడం ఖాయమన్నారు. దేశంలో తొలిసారి గిరిజన మహిళను అత్యున్నత రాష్ట్రపతి పదవికి పోటీకి నిలబెట్టిన నేపథ్యంలో విభిన్న పార్టీల్లోని బలహీనవర్గాల ఎంపీలూ ఆమెకు మద్దతిచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# కల్యాణ మండపాలు నిర్మించాలి

## టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్



భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : జివిఎంసి సౌజన్యంతో చిట్టి వలస, తగరపువలస ప్రాంతంలో కళ్యాణ మండ పాలు నిర్మిం చాలనీ టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్ అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఆయన మాట్లాడుతూ శుభ కార్యాలు, ప్రజా సమస్యలపై చర్చలు సమావేశాలకు, ప్రభుత్వ, ప్రైవేటు మీటింగులకు ఎంతో ఉపయోగంగా ఉండే చిట్టివలస జూట్ మిల్స్ నిర్మించిన వెల్ఫేర్ సెంటర్ ,సిజెఎం కళ్యాణ మండపం, సంత పేట లో మున్సిపల్ పర్యవేక్షణలో ఉండే ఎన్టీఆర్ కళ్యాణ మండపం లు ఇప్పుడు లేవనీ తెలిపారు.చిట్టివలస జూట్ మిల్లు మూతపడటంతో వెల్ఫేర్ సెంటర్, జూట్ మిల్ కళ్యాణమండపం రెండు వినియోగం లేవనీ చెప్పారు. సంతపేట లో ఉండే ఎన్టీఆర్ కళ్యాణ మండపం స్థానంలో రెండు కళ్యాణ మండపాలు నూతనంగా నిర్మించి అందులో ఒకటి ఏసీ ఫంక్షన్ హాల్ కింద తయారు చేయడం కోసం అని కూల్చివేశారనీ తెలిపారు. ఇప్పుడు ఆ స్థలం రైతు బజార్ కోసం కేటాయిస్తున్నారనీ అన్నారు. శుభకార్యాలకు ఎంతో అందుబాటులో ఉండే ఫంక్షన్ హాల్స్ మూతపడడం వలన పేద, మధ్యతరగతి కుటుం బాలకు ఇబ్బందికరంగా మారిందనీ, వర్షాలు వస్తే శుభకార్యాలు జరపడం మధ్య తరగతి కుటుంబాలకు కష్టతర మైన విషయమనీ చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబం వారు ఏదైనా చిన్న శుభకార్యం చేయాలంటే ప్రైవేటు ఫంక్షన్ హాల్ లను ఆశ్రయించక తప్పటం లేదనీ, వేల రూపాయల నుండి లక్షల రూపాయలకు చేరుతున్న పరిస్థితి అందరికీ తెలిసిన విషయమే ననీ తెలిపారు.అధికారంలో ఉన్న పాలక పక్షం గానీ, అధికార యంత్రాంగం గానీ ఈ పరిస్థితులను గమనించే ఆలోచనే చేయడం లేదని చెప్పారు. కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ జీవీఎంసీ వారి సౌజన్యంతో నిర్మించాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామనీ అన్నారు.ఇంకా ఈ సమావేశంలో ఒకటవ వార్డు ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు, సెక్రెటరీ వానపల్లి సత్య, తెలుగుదేశం నాయకులు సరగడ నర్సింగ్ రావు, మద్దిల సుబ్బారావు, గిడుతూరి శ్రీనివాస్, గరే సదానంద తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థలో .. "విజ్ఞాన పరిమళాలు"



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఎద విద్యార్థు లను.."విద్యాకుసుమాలు''గా..తీర్చిదిద్దుతున్న సంస్థ..రామకృష్ణ మిషన్ ఆశ్రం జిల్లా కేంద్ర పిల్లల గ్రంథాలయం సహకారంతో..ఉచిత విద్యా తరగతులతో పాటు కంప్యూటర్ శిక్షణ తరగతులు పేదల వాడల్లో ఉండే నిరుపేద విద్యార్థులను.. "విద్యా కుసుమాలు''గా తీర్చిదిద్దడం కోసం. విశాఖ, పాత నగరంలో ఉన్న వివేకానంద సంస్థ ఎంతగానో శ్రమిస్తోంది..శ్రీ రామకృష్ణ మిషన్ ఆశ్రమం, జిల్లా కేంద్ర పిల్లల గ్రంథాలయం సంయుక్త సహకారంతో వివేకానంద సంస్థలో.. ఉచిత విద్యా శిక్షణ తరగతులతో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు కూడా నిర్వ హిస్తోంది. అక్కడితో ఆగిపోకుండా ..విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేందుకు..అనేక విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

జనరల్ నాలెడ్జ్, వ్యక్తిత్వ వికాసం,పురాణ, ఇతిహాసాలు, ఆధ్యాత్మికత అంశాలపై.. అవగాహన కల్పిస్తూ..క్విజ్ పోటీలు నిర్వహిస్తూ..వారిని "విద్యా వజ్రాలు"గా సాన పెడుతోంది. పేదరికం కారణంగా.. నిరుపేద విద్యార్థులు విద్యలో వెనుకబడి పోకూడదు అనే లక్ష్యంతో..ఈ బహుత్ సేవా కార్యక్రమాన్నీ..ఓ యజ్ఞంలా నిర్వహిస్తోంది.

# అభిజిత్ కార్మికులు పోరాడి విజయం సాధించారు



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్ ) : సెజ్ లో అభిజిత్ కార్మి కులు గత మూడు రోజు లుగా చేస్తున్న పోరాటం విజయవంతం అయింది. శనివారం యాజమాన్యానికి కార్మికుల మధ్య జరిగిన చర్చలు విజయవంతం అయ్యాయి. కార్మికులు పోరాడి వేతనాలు పెంచు కున్నారు. ఈ సందర్భంగా సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటే శ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి రాము మాట్లాడుతూ ఎస్ఈజెడ్ లోని కార్మికుల అందరి విజయ మని అన్నారు.

మూడు రోజులపాటు అభిజిత్ కార్మికులు వీరోచితంగా పోరాడి కార్మికులు యాజమాన్యం మెడలు వంచి వేతనాలు పెంచుకోవడం స్పూర్తిదాయక మన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే. లోకనాథం పాల్గొని కార్మికుల పోరాటానికి మద్దతు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టియన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు, సిఐటియు మండల కార్యదర్శి కుంద్రపు సోమునాయుడు, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ జగన్నాథ స్వామి వారి ప్రచార రథం ప్రారంభం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : టౌన్ కొత్త రోడ్డులోని శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాలను ఘనంగా నిర్వహించాలని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. ఈ నెల 28నుండి వచ్చేనెల 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న శ్రీ జగన్నాథస్వామి వారి రథోత్సవాలు విజయవంతం చేయడంలో భాగంగా ప్రచార రథాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ టర్నర్ సత్రం ఆవరణలో జరుగు రథ యాత్రకు సంబంధించి భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. జూలై 1న తొలి రథయాత్ర,11న తిరుగు రథయాత్ర నిర్వ హణలో అన్నీ జాగ్రత్తలు పాటించాలని అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ఉత్సవాల నిర్వహణలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. ప్రసన్న లక్ష్మి,అర్చకులు పి.జగన్నాథచార్యులు మరియు ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు

# 98శాతం నెరవేర్చిన ఘనత వైసీపీదే

### పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్



పరవాడ(విజయభాను న్యూస్) : పరవాడ మండల వైసీపీ పార్టీ కార్యాలయంలో పరవాడ మండల వై.సి.పి మండల కమిటీ లు, గ్రామ కమిటీ లు గురించి చర్చించడానికి స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన 98 శాతం హామీలు నెరవేర్చడం జరిగింది అని తెలిపారు. ఒకవైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి కూడా రెండు కళ్ళు గా ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు . అధికారంలోకి వచ్చిన తరువాత మొట్ట మొదటి ప్లీనరీ సమావేశాన్ని జులై 8,9 తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో గుంటూరు సమీపంలో జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే, ముందుగా నియోజకవర్గ స్థాయి, మరియు జిల్లా స్థాయి ప్లీనరీ నిర్వహించాలి అని పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాలు మేరకు , తేదీ 29-06-2022 అనగా బుధవారం ఉదయం 9:00 గంటలకు వేపగుంట పరిధిలో ఉన్నటువంటి మీనాక్షి కన్వెన్షన్ హాల్ లో బారి స్థాయి లో జిల్లా స్థాయి ప్లీనరీ నిర్వహించాలని పెద్దలు అందరం కలిసి ననిర్ణయం తీసుకోవడం జరిగింది.

కావున ఈ ప్లీనరీ సమావేశానికి ముందే గ్రామ కమిటీ లు, మండల కమిటీ లు, అనుబంధ విభాగల కమిటీ లు, వార్డు కమిటీ లు అన్ని పూర్తి చేసుకొని , పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తని కూడా ప్లీనరీ సమావేశం లో భాగస్వామ్యం చేసుకొని వారి అందరికి కలిగేటువంటి గౌరవం ఇవ్వాలని ఒక ఉద్దేశంతో ప్లీనరీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని తెలిపారు. కావున పెద్ద ఎత్తున పార్టీ శ్రేణుల అందరూ కూడా తరలి వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, 85 వ వార్డు అధ్యక్షులు, పరవాడ మండల బూత్ కమిటీల ఇంచార్జి ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరావు,బూస అప్పలరాజు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, తిక్కవాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పిఎసియస్ చైర్మన్ బురద రాజు , వై.సి.పి నాయకులు బొంది అచ్చిబాబు, కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న , గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, పిఎసియస్ డైరెక్టర్ మడక సూరిబాబు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, వై.సి.పి నాయకులు తిక్కడ సత్యనారాయణ, నాయుడు పాలెం ఎంపీటీసీ అభ్యర్థి బండారు కృష్ణ బాబు, వై.సి.పి నాయకులు కుంద్రాపు తాతజి, కావలి వాసు, కావలి అప్పలరాజు, మడక గణేష్, కోరుకొండ రమణ, యమహా నాయుడు, గంగరాజు, బండారు శ్రీను, పల్లా గోవింద్, చింతకాయల అమ్మోరు, మసేను,సురాడ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరవాడ వైస్ ఎంపీపీ బంధం జన్మదిన వేడుకులు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండల వై.సి.పి పార్టీ కార్యాలయం లో పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకులు అంగరంఘ వైభవంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం శుభాకాంక్షలు తెలియచేసారు. వైస్ ఎంపిపీ బంధం నాగేశ్వరావు ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరిపికోవాలానీ రానున్న రోజుల్లో అయన ఎంచుకున్న రాజకీయ రంగంలో ఉన్నత స్థాయికి ఎదుగాలానీ అకాక్షించారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రాపు వరలక్ష్మి సీతా రామయ్య, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, తిక్కవాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పిఎసియస్ చైర్మన్ బురద రాజు , వై.సి.పి నాయకులు బొంది అచ్చిబాబు, కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న , గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, పిఎసియస్ డైరెక్టర్ మడక సూరిబాబు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, వై.సి.పి నాయకులు తిక్కడ సత్యనారాయణ, నాయుడు పాలెం ఎంపీటీసీ అభ్యర్థి బండారు కృష్ణ బాబు, వై.సి.పి నాయకులు కుంద్రాపు తాతజి, కవాలి వాసు, కవాలి అప్పలరాజు, మడక గణేష్, కోరుకొండ రమణ, యమహా నాయుడు, గంగరాజు, బండారు శ్రీను, పల్లా గోవింద్, చింతకాయల అమ్మోరు, మసేను,సురాడ తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి నా ధ్యేయం : సర్పంచ్ సిరపురపు

### ఆర్‌డబ్ల్యుయస్ అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించిన సర్పంచ్



పరవాడ (విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన పరవాడలో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల నుండి జగన్నాధం వీది వరుకు నిర్మి స్తున్న మురుగు కాలువలును శనివారము అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖతో కలిసి పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ మూడు లక్షల యాభైవేలు పంచాయితీ నిదులుతో ఈమురుగు కాలువలును నిర్మిస్తున్నట్లు తెలిపారు. కాలువల నిర్మాణంలో నాణ్యేతా ప్రమాణాలు పాటించాలానీ సూచించారు. త్వరలోనే ఎస్ సి ,బీసి కోలనీలో ఎన్టీపిసి సియస్ అర్ నిధులుతో సిసి రోడ్లు నిర్మాణపనులు ప్రారంభం అవుతాయనీ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్దానిక వైసిపి నాయకులు,అర్ డబ్లూయస్ అదికారులు మరియు పైల రమణ,కంట్రాక్టర్ నర్సింగ్ రావు తథితర్లు పాల్గోన్నారు.

# విజయభాను సంపాదకీయం

## అంతరాలను పెంచే 'బైజూస్'

గడిచిన రెండు సంవత్సరాల కరోనా కాలంలో ఆన్‌లైన్ బోధనాభ్యసన ద్వారా విద్యారంగంలో ఎదురైన అనేక సమస్యలను ప్రత్యక్షంగా చూశాం. కోవిడ్‌ను అడ్డం పెట్టుకుని సంప్రదాయక విద్యా వ్యవస్థను దెబ్బ తీసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేసింది, చేస్తున్నది. కేంద్రం ఆజ్ఞలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాచుకు కూర్చుంది. ఇది ప్రత్యామ్నాయం కాదని సర్వేలు, విద్యా వేత్తలు తెలియచేసినప్పటికీ విద్య ద్వారా వ్యాపారం కోసం ముమ్మర ప్రయత్నం చేస్తున్నది. ఈ పరిస్థితి కె.జి నుండి పి.జి వరకు ఉంది. మార్కెట్ విస్తరణ కోసం మన సంప్రదాయ విద్యా వ్యవస్థపై ఈ రూపంలో సైద్ధాంతిక దాడి ప్రారంభమైంది. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ ప్రకటన సందర్భంగా ఇ-లెర్నింగ్‌ను దేశ వ్యాప్తంగా అందుబాటు లోకి తెచ్చి డిజిటల్ విద్యను ప్రోత్సహించడమే దీని లక్ష్యమని ప్రకటించారు. ఇక్కడ గమనించాల్సిన అంశం ఒకటుంది. కోవిడ్‌కు ముందే మన దేశంలో కార్పొరేట్ సంస్థలతో కుదుర్చుకున్న భారీ ఒప్పందాలు ఇప్పుడు బయట పడుతున్నాయి. దేశంలో ఆన్‌లైన్ విద్యా వ్యాపారం కోసం ఇప్పటికే బైజూస్, ఆన్ అకాడమీ, దేశీ, ఎడెక్స్, కోర్సెరా, ఆలివ్ బోర్డ్...వంటి కార్పొరేట్ సంస్థలు విద్యారంగంలో పెద్ద ఎత్తున వ్యాపారం కోసం ప్రయత్నం చేస్తున్నాయి. ఎడెటెక్ సంస్థకు 3 కోట్ల వరకు, బైజూస్ కు 3 కోట్లు దాటి విద్యార్థులు వినియోగదారులుగా ఉన్నారనేది సమాచారం. కేంద్ర ప్రభుత్వం అన్ని స్థాయిలలో విద్య నుంచి తప్పుకుని ఆన్‌లైన్ విద్యా మార్కెట్‌ను ప్రోత్సహించే చర్యలను వేగవంతం చేసింది. అదే కోవలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు పూర్తిగా ద్వారాలు తెరిచింది.ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ విద్య అందిస్తున్న 100 కంపెనీలలో ఇదొకటిగా ఉంది. 21 దేశాలలో 15 కోట్ల మంది విద్యార్థులు వినియోగదారులుగా ఉన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బైజూస్ కార్పొరేట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. బైజూస్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా నాల్గవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆ కంపెనీ తయారు చేసిన సిలబస్ లేదా కంటెంట్‌ను మాత్రమే ప్రవేశపెడతారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆన్‌లైన్ విధానాన్ని తేవడానికి ప్రయత్నం చేసింది. కరోనా అందుకు కలసి వచ్చింది. 2030 నాటికి ఉన్నత విద్య వరకు 50 శాతం ప్రవేశాలు లక్ష్యంగా పెట్టుకుంది. అంటే జాతీయ నూతన విద్యా విధానం (ఎన్.ఇ.పి)లో పేర్కొన్న సంస్కరణలని చెప్పవచ్చు. ప్రతి విద్యార్థికి ట్యాబ్ ఇస్తారట. తరగతి గదికి ఒక టి.వి పెడతారట. వారి కంటెంట్‌నే పాఠ్యపుస్తకాలుగా అందుబాటు లోకి తేనున్నారు. అయితే...అనేక ఛానళ్లతో, విదేశీ యూని వర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుని గతంలో పెట్టిన ఆన్‌లైన్ క్లాసులు పేద, బడుగు బలహీన వర్గాలకు ఏ మాత్రం ఉపయోగ పడలేదు. అందుకే రెండు తెలుగు రాష్ట్రాలలోని తల్లిదండ్రులు పాఠశాలలు తెరవాలని, భౌతికంగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సౌకర్యాల లేమి ఒకవైపు వెంటాడుతుండగా...కొన్ని ప్రాంతాలలో పాఠశాలలు లేవు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో అక్షరాస్యత రేటు స్వల్పంగా ఉన్నది. పునాది విద్యపై శ్రద్ధ పెట్టలేని ప్రభుత్వం ఇప్పుడు ఆన్‌లైన్, డిజిటల్ విద్యా వ్యవస్థల ప్రవేశానికి అత్యంత ఉత్సాహం చూపుతున్నది.

ఆన్‌లైన్ కోసమే అంతా : పెద్ద మార్కెట్ కోసం కార్పొరేట్ సంస్థలకు లాభాలను చేకూర్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చు తుంది. ఇందులో భాగంగానే రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చింది. దేశంలో ఏ రాష్ట్రంలోను ఎన్.ఇ.పి ని ముందుగా అమలు చేయలేదు. కాని మన రాష్ట్రంలో జీవో 172 ఉత్తర్వులను అమలు చేసి పాఠశాలలను కుదించే ప్రయత్నం చేసింది. విద్య పునర్ వ్యవస్థీకరణ పేరుతో ప్రపంచబ్యాంకు నుండి అప్పు తెచ్చి సంస్కరణలకు పూనుకుంది. తాజాగా 117 జీవో తెచ్చి పాఠశాలల విలీనం, విద్యా సంస్థలను కేంద్రీకరించడం, ప్రాథమిక పాఠశాలల వ్యవస్థ లేకుండా చేయడం, కేవలం ఆంగ్ల మాధ్యమానికే ప్రాధాన్యతను ఇవ్వడం, ఉపాధ్యాయుల పోస్టులు రేషనలైజేషన్ చేయడం తదితర చర్యలు... భవిష్యత్తులో బైజూస్ వంటి డిజిటల్ విద్యా విధానానికి మార్గం సుగమం చేయడానికే. ఉపాధ్యాయుల అవసరాన్ని, ప్రాధాన్యతను డిజిటల్ విద్య తగ్గించనుంది. నేటి పాలకులకు కూడా అదే కావాలి. కనుక రాష్ట్రంలో సంస్కరణలను వేగవంతం చేస్తున్నారు.

# చంద్రబాబుని ఢిల్లీలో పట్టించుకునే నాథుడు లేడు

## - ట్విట్టర్ లో ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): దేశ రాజధానిలో చక్రం తిప్పాను అని చెప్పుకునే ప్రతిపక్ష నేత చంద్రబాబును ఢిల్లీలో పట్టించుకునే నాధుడే లేడని వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం పలు అంశాలపై ఆయన ట్విట్టర్ లో స్పందించారు. చంద్రబాబు ఢిల్లీలో చక్రాలు, బొంగరాలు తిప్పానని, చాలా మందిని రాష్ట్రపతులు- ప్రధానులుగా చేశానని చెప్పుకుంటాడని, పాలకపక్షం సరే - కనీసం ప్రతిపక్షం కూడా ఆ డర్టీయెస్ట్ పొలిటిషియన్ వైపు చూడటం లేదన్నారు.చంద్రబాబు 'ఔట్' డేటెడ్' పొలిటీషియన్ అని చెప్పడానికి ఇంకేమి కావాలని అన్నారు. ఓవైపు రాష్ట్రపతి ఎన్నిక, మరోవైపు మహారాష్ట్రలో రాజకీయ సంక్షోభం, అస్సాం వరదల్లో 50 లక్షల మంది నిరాశ్రయులు...ఇలా దేశంలో ఎన్నో పరిణామాలు జరుగుతున్నా జాతీయ నాయకుల నుంచి కనీసం ఫోన్ కానీ మద్ధతు కాని అడిగారా? అని చంద్రబాబుని ఆయన ప్రశ్నించారు.

ఢిల్లీలో నీ పరపతి ఏమిటో తెలియట్లేదా చంద్రబాబు అంటూ ఎద్దేవా చేశారు. అచ్చంనాయుడు, బుచ్చయ్య చౌదరి, బుద్ద వెంకన్న,అయ్యన్న పాత్రుడు, లోకేశ్,చంద్రబాబు దాకా ప్రతి వాడు అధికారంలోకి వస్తే వాణ్ణి వేసేస్తాం, వీణ్ణి పొడిచేస్తాం అని ప్రగల్భాలు పలికే వారే కాని ఇంకో తరం వరకు మీరు అధికారంలోకి వచ్చేదీ లేదు, పీకేదీ లేదని స్పష్టం చేశారు.

# వ్యాయామంలో మెరుగైనది 'వాకింగ్'

## మంత్రి గుడివాడ అమర్నాద్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): అనుదినం మనం చేసే వ్యాయామాలన్నింటి లోనూ వాకింగ్ చాలా మెరుగైనదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. వాక ర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో మంత్రి అమర్ నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడక నవరత్నాలుగా గుర్తింపుపొందిన వారిని సన్మానించారు. ఈ సభలో మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ కోవిడ్ తరువాత ప్రతి ఒక్కరిలోనూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగిందని అన్నారు. విశాఖనగరంలో ఆళ్వార్ దాస్ పలు వాకర్స్ క్లబ్ లను ఏర్పాటు చేశారని అన్నారు. ఆ క్లబ్ లు ఇప్పుడు లక్షలాది మందికి ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్య క్రమంలో మంత్రి అమర్ నాథ్ను వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షలు ఎం.వి. నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో పనిచేయండి

## : రెవెన్యూ శాఖా మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం,** 1998 డీఎస్సీ లో క్వాలిఫై అయిన వారికి పోస్టింగ్స్ ఇస్తూ మానవతా దృక్పథం చాటుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతగా ఉండడం అంటే చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చడమేనని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఇవాళ పెద్దపాడు కార్యాలయంలో డీఎస్సీ 1998 అభ్యర్థులు మంత్రి ధర్మానను కలుసుకుని సీఎంకు, అదేవిధంగా ఇతర ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు చెల్లించారు. తమ కష్టం గుర్తించి, తమ సమస్యను మానవతా దృక్పథంతో అర్థం చేసుకున్న సీఎం జగన్ వెంటే తామంతా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ.. ఆర్థిక ఉన్న కష్టాలను పట్టించుకోకుండా, ఇచ్చిన మాటను నిలుపుకునేందుకు సీఎం వీరి విషయమై సానుకూల నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ సమాజాన్ని మార్చాలి అన్నా, ఈ సమాజంలో శతాబ్దాలుగా నష్టపోతూ ఉన్న వర్గాలు, ముఖ్యంగా నిరాశ, నిస్పృహల్లో ఉన్న వర్గాలు వారి జీవితాల్లో ఆశలు చిగురించేలా చేయాలని, స్వాతంత్ర్యం అనంతరం మా జీవితాలు బాగు పడ్డాయి అన్న ఆలోచన వచ్చే విధంగా పాలన సాగించాలని జగన్ మోహన్ రెడ్డి భావిస్తూ ఉన్నారని, ఆ దిశగా ప్రయాణిస్తున్న ప్రభుత్వానికి ఎవరు స్థాయిలో వారు ఆయనకు మద్దతుగా నిలవాలి అని అన్నారు.

## కవి సమయం

### గో రక్షతి రక్షిత

గోమాత పూజనీయం
మాతృమూర్తి కంటే ఆదరణీయం
గోపూజ సర్వ దేవతల పూజ
వర్ణాశ్రమాలతో కూడిన
సనాతన ఆర్ష ధర్మానికి మూలం గోవు
గోదూషణ దేవతా దూషణ కంటే ఘోరం
గోహింస నిష్కృతి లేని పాపం
గోవధ బ్రహ్మ హత్యా పాతక సమానం
గోపాలు దివ్యౌషధం
గోమూత్రం సర్వ వ్యాధి నివారకం
గో సంపద పరిరక్షణ మనందరి కర్తవ్యం

సి. ప్రతాప్
ఫ్లాట్ నెంబర్ : 102, శుభ రెసిడెన్సీ
రైల్వే న్యూకోలనీ
విశాఖపట్నం - 530018
మొబైల్ నెంబరు : 98660 71785

# పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : త్రయోదశి తె.3.10; కృత్తిక ప.1.59; వర్జ్యము లేదు | ఆదివారం 26-06-2022

a **మేషం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

b **వృషభం** : సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది.

c **మిథునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

d **కర్కాటకం** : నూతన వ్యాపారాలు చేయువారి వ్యవహారాలు అనుకూలించును. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందు తుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

e **సింహం** : ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు.

f **కన్య** : హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పని వారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

g **తుల** : ప్రయాణాల లోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

h **వృశ్చికం** : కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతాయి. మీరు అనుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అను కూలత

.i **ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించు కోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషిం చటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది.

j **మకరం** :వృత్తిపరమైన సమా వేశాలకు అనుకూలం. లక్ష్యసాధనకు మీరే చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సమకారం లభిస్తుంది.

k **కుంభం** : రాజకీయ, సినీరంగ కళాకారులకు శుభప్రదం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు. **మీనం** : శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియ మైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగ స్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సా హపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి..

# సంపదలను ప్రసాదించే శివుడు

## సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయట పడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

### ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



# శ్రీ విశ్వ మెడికల్ విద్యార్థుల విజయోత్సవ వేడుక




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శ్రీ విశ్వ ఐ.ఐ.టి & మెడికల్ అకాడమీ నందు ఇంటర్మీడియట్ తో పాటు మెడికల్ కోచింగ్ నందు విజయం కైవసం చేసుకున్న విద్యార్థులందరిని, శ్రీ విశ్వ ఐ.ఐ.టి & మెడికల్ అకాడమీ కాలేజీ విజయోత్సవ కలయిక ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమం ఆంధ్రా యూనివర్సిటీ కన్వీన్షన్ హాల్ నందు జరిగింది. ఆంధ్ర మెడికల్ కాలేజీ పూర్వ ప్రిన్సిపాల్ డా.సుధాకర్, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.కృష్ణ ప్రసాద్ లు మరియు శ్రీ విశ్వ కాలేజీ చైర్మన్ శ్రీ ధర్మరాజు, డైరెక్టర్ పి.సూర్యనారాయణ చేతుల మీదుగా సుమారు 80 మందికి పైగా మెడికల్ విద్యార్థులందరి కి ఘనంగా సన్మా నం జరిపారు. విద్యార్థులు, వారి తల్లి తండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని మా కలలు సాకారం శ్రీ విశ్వ మెడికల్ అకాడమీ ద్వారా జరిగి నందుకు ఆనందం గా ఉందని, మేము సంస్థ యాజమాన్యం, అధ్యాపకు లకు పేరు పేరున ధన్య వాదములు తెలియజేసుకొంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమం నందు...

శ్రీ విశ్వ ఐ.ఐ.టి & మెడికల్ అకాడమీ డీన్స్, టీచింగ్, నాన్ టీచింగ్ సభ్యులు, డిజిఎంలు, ఏజీఎమ్ లు పాల్గొన్నారు.

# 250 మందికి ఒకేసారి డిప్యూటేషన్ లా న్యాయం చేయండి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతి



అల్లూరి సీతారామరాజు జిల్లా.పాడేరు. (విజయభాను న్యూస్) : ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి.సుజాతని గిరిజన ప్రాంత వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా, ప్రభుత్వ ఉత్తర్వుకు వ్యతిరేకంగా 250 మంది కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను ఒకేసారి డిప్యుటేషన్లు వేయడం అన్యాయ మని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వైద్య ఆరోగ్య శాఖ లోని కాంట్రాక్టు ఉద్యోగులకు డెప్యూటషన్స్ గాని, వర్క్ అడ్జస్ట్మెంట్ లో తాత్కాలిక సర్దుబాటు గాని లేదని ఉత్తర్వులు ఉన్నాయని, అయినప్పటికీ అధికారులు 250 మంది ఉద్యోగులను ఒకేసారి డిప్యూటేషన్ చేయ దానికి సర్వం సిద్ధం చేయడం ఆందోళనకు గురి చేస్తుందని, ప్రస్తుతం గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఎపిడిమిక్ సీజన్లో ఒకేసారి ఇంత మంది ఉద్యో గులను మార్చడం వలన ఉద్యోగులు క్రొత్త ప్రాంతానికి అవగాహన చేసు కోవ డంలో సమయం పడుతుందని మారు మూల గ్రామాల్లో గిరిజన ప్రజానీకానికి మలేరియా, డయేరియా, టైఫాయిడ్, కోవిడ్ మొదలగు వ్యాధులకు చికిత్స అందించడానికి కొంత ఇబ్బందులు ఎదురవుతాయని, ఆరోగ్యపరమైన ఇబ్బందులు, ఇతరత్రా ఇబ్బందులు ఉన్నవాళ్లకి మానవతా దృక్పథంతో డిప్రెషన్ లు వేయడం తప్పేమి లేదని, కానీ ఎటువంటి అత్యవసర పరిస్థితులు లేనప్పుడు 250 మందిని డిప్యూటేషన్ లు వేయడం చాలా మంది ఉద్యోగుల్లో చాలా అనుమానంగా, ఆందోళనకరంగా ఉందని ఉద్యోగ సంఘ నాయకులు అధికారి దృష్టికి తీసుకు వచ్చారు.

కొద్దిమంది వ్యక్తుల మూలంగానే వారి శ్రేయస్సు కోరి కొద్ది మంది అధికారులు ఇటువంటి కార్యక్రమాలకు పూనుకున్నారని, దీని మూలంగా 250 మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నారని కావున తక్షణమే తమరు కల్పించుకొని ప్రభుత్వ ఉత్తర్వు లకు వ్యతిరేకంగా చేయబోతున్న తాత్కాలిక బదిలీలను నిలుపుదల చేయాలని, ఒకప్పుడు డిప్యూటేషన్ శరణ్యం అనుకుంటే ఎక్కడైతే పోస్టింగ్ ఇస్తారో అక్కడే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, విధుల నిర్వహణ ఒకచోట జీతాలు ఇంకోచోట అయితే సమస్యలు ఎదురవుతాయని అలా చేయ లేనియెడల ఈ యొక్క కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని బహిష్కా రిస్తామని ఉద్యోగ సంఘ నాయకులు అధికారి వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే డి ఎమ్ హెచ్ ఓ మేడం గారు కల్పించుకుని ఈ తాత్కాలిక బదిలీల కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని కోరడం జరిగింది.

**27న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశం**

జరగబోవు డెప్యూటషన్ ప్రక్రియ పై చర్చింటకు, జిల్లా కలెక్టర్ గారిని కలసి వినతిపత్రం ఇవ్వడానికి గాను కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులు అందరూ సోమవారం పాడేరు రావాలని పత్రిక ముఖంగా కోరుచున్నాము. ఈ కార్య క్రమంలో నాయకులు శెట్టి నాగరాజు, కె.లక్ష్మణ్ రావు, సీతా రామరాజు, రమేష్, కామెష్, వెంకటరావు, కె.వి.వి.ఆర్.మూర్తి, గోవిందు, వీర్రాజు, అప్పారావు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు పాఠశాల విద్యార్థులకు

# ఆగస్టు 10 వరకు వివిధ విభాగంలో క్విజ్ కాంపిటేషన్ పోటీలు నిర్వహణ

### ప్రారంభ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మన దేశానికి స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాలు ఆయన సందర్భంగా ఆజాదీ కి అమృత మహోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు బి వి మురళి మనోహర్ అధ్యక్షతన జిల్లాలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించడానికి అసోసియేషన్ నిర్ణయించి స్కూల్స్ ప్రారంభం అయిన నాటినుండి ఆగస్టు 10వ తేదీ మధ్యలో దేశభక్తి గీతాలు వ్యాసరచన ఎలక్యూషన్ క్విజ్ కాంపిటేషన్ నిర్వహించడం జరుగుతుంది దీనికి సంబంధించిన ప్రారంభ కార్యక్రమం మరియు పోస్టర్ ఆవిష్కరణ ఈరోజు విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీలో విశాఖ ప్రథమ పౌరురాలు మేయర్ శ్రీమతి వెంకట హరికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ అసోసియేషన్ స్టేట్ చైర్మన్ శ్రీ కె ఎస్ ఎన్ మూర్తి డిస్ట్రిక్ట్ హానర్ బుల్ ప్రెసిడెంట్ మణికుమార్ వివిధ స్కూల్ కరస్పాండెంట్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇటువంటి కార్య క్రమాల వల్ల విద్యార్థుల్లో మన దేశం పట్ల స్వతంత్ర ఉద్యమం పట్ల అవగాహన కలిగి దేశభక్తిని పెంపొందించడం జరుగుతుందని తద్వారా మంచి భావిభారత పౌరులను తయారు చేయడానికి వీలవుతుందని తయారు చేయడానికి వీలవుతుందని తెలియజేశారు ద్రోణంరాజు శ్రీవాస్తవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ప్రతి విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటుగా దేశభక్తిని కూడా పాఠశాల దశలోనే నేర్పించి నట్లయితే మంచి దేశ పౌరులుగా రాబోయే తరాలకు అందించటానికి వీలుంటుందని తెలియజేశారు.

## ‘డాన్స్ ఇండియా డాన్స్’ ఇప్పుడు తెలుగులో...

## నేడు విశాఖలో ఆడిషన్స్ నిర్వహించనున్న ‘జీ తెలుగు’

విశాఖపట్నం : ‘జీ తెలుగు’ తమ వీక్షకులకు నాన్-స్టాప్ వినోదాన్ని పంచేందుకు గాను, ప్రతిభను గుర్తించి మరియు దాన్ని ప్రోత్సహించేందుకు గాను ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది. ఇందులో భాగంగా, దేశవ్యాప్తంగా పేరుగాంచిన ‘జీ నెట్వర్క్’ యొక్క ప్రీమియం రియాలిటీ షో ం డాన్స్ ఇండియా డాన్స్ ం ఇప్పుడు తెలుగులో త్వరలో మీ ముందుకు రాబోతుంది. ఈ షో ఇప్పటికే పలు భాషలలో నిర్వహింపబడి అద్భుతమైన విజయాన్ని అందుకుని, చిత్రపరిశ్రమకు మంచి టాలెంట్ ను అందించిన విషయం తెలిసిందే. ఐతే, ఈ అవకాశాన్ని తెలుగు ప్రేక్షుకులకు కూడా కల్పించేందుకు, ‘జీ తెలుగు’ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న అద్భుతమైన డాన్సర్స్ ని వెతికిపట్టుకునేందుకు ఆడిషన్స్ నిర్వహించబోతుంది. ఐతే, ‘డాన్స్ ఇండియా డాన్స్ - తెలుగు’ కాన్సెప్ట్ కాస్త భిన్నంగా ఉండబోతుంది. వివిధ సాంస్కృతిక నేపథ్యం మరియు జీవనశైలి కలిగిన డాన్సర్స్ ను ఇరు రాష్ట్రాలలోని పలు నగరాల్లో ఆడిషన్స్ నిర్వహించి వెతికిపట్టుకోనుంది ‘జీ తెలుగు’. ఇందులో భాగంగా, జూన్ 26న విశాఖపట్నం జగదాంబ జంక్షన్ సూర్యబాగ్ కు చెందిన వైశాఖి జల ఉద్యానవనంలో ఆడిషన్స్ నిర్వహింపబడనున్నాయి. డాన్స్ మీద ఆసక్తివున్న 6 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారెవరైనా ఈ ఆడిషన్స్ లో పాల్గొన వచ్చు. అయితే, తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు జూన్ 26న తిరుపతిలో జరిగే ఆడిషన్స్ లో కూడా పాల్గొనవచ్చు.

ఆదేవిధంగా, ఆశావహులు డిజిటల్ ఆడిషన్స్ లో పాల్గొనాలంటే మీ యొక్క డాన్స్ వీడియో షూట్ చేసి 9154984009 నెం.కి వాట్సాప్ చేయండి లేదా did.zeetelugu@gmail.com కి ఈమెయిల్ చేయండి. మీరు didtelugu.zee5.com కు లాగాన్ అవ్వడంద్వారా కూడా మీ వీడియోలను పంపవచ్చు.

# అపరిశుభ్ర వాతావరణంతో

## సామాజిక మరుగుదొడ్లు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీ వి ఎం సీ భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న సామాజిక మరుగుదొడ్లు అపరిశుభ్ర వాతావరణంతో ఉన్నాయని, తక్షణమే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ కోరారు.స్థానిక టిడిపి కార్యాలయం లో ఆమె మాట్లాడుతూ బోయవీధి, ఎగువపేట, తోటవీధి, రెల్లివీధి మరియు ఇతర మార్కెట్ యార్డ్ ల వద్ద సామాజిక మరుగుదొడ్లు ఉన్నాయని వీటి నిర్వహణలో లోపం అలాగే నీటి కొరత కారణంగా అపరిశుభ్ర వాతావరణంతో అధ్వాన్న స్థితిలో ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కారణంగా అంటు వ్యాదులు ప్రభలే అవకాశం ఉన్నందున అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజల సౌలభ్యం కోసం సామాజిక మరుగుదొడ్లు ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేశారని అన్నారు. కొన్ని మరుగుదొడ్లకు నీటి సౌకర్యం లేకపోవడం, మరికొన్నింటికి కేర్ టేకర్స్ లేకపోవడం, ఇంకొన్నింటికి అసలు మౌలిక సౌకర్యాలు లేకపోవడం ఈ అధ్వాన్న స్థితికి కారణమని గంటా నూకరాజు అన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టు కొని ప్రజలకు ఎటువంటి అంటు వ్యాదులు శోకకుండా జాగ్రత్తలు తీసుకోవా లని అన్నారు. అదేవిధంగా బీచ్ లో ఉన్న టాయ్లెట్స్, మార్కెట్ యార్డ్ లో ఉన్న టాయ్ లెట్స్ నిర్వహణ కూడా అంతంతమాత్రంగా ఉన్నాయని వాటి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాలేజ్ టాపర్ ను అభినందించిన 2వవార్డు కార్పొరేటర్



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 965మార్కులు సాధించి బాసర కాలేజ్ టాపర్ గా నిలిచిన చిల్లపేట గ్రామానికి చెందిన చిల్ల షర్మిల ను 2వ వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకులు, గాడు అప్పలనాయుడు విద్యా ర్థిని ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకి, పుట్టినఊరికి మంచి పేరు తేవాలని విద్యార్థినిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిడీపి నాయుకులు జీరు సత్యం, జీరు ఈశ్వర్రావు, చిల్ల అప్పల రెడ్డి, సరగడ గోపి, చిల్ల ఎర్రయ్య రెడ్డి, చేట్ల కోటేశ్వరరావు, జీరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత జాబ్ మేళా




విశాఖపట్నం (విజయభాను న్యూస్) విశాఖలో తమ బ్రాంచీని ప్రారంభిస్తున్న సందర్భంగా విశాఖ నిరుద్యోగ యువతకు ఉచిత జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్యాకెట్ ప్రెప్ సంస్థ విశాఖబ్రాంచ్ హెడ్ కళ్యాణ్ ప్రధాని తెలిపారు.విశాఖలో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ విభాగాల్లో పేరొందిన తమ సంస్థ హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుందన్నారు. తిరుపతి,విజయవాడ లో కూడా తమ బ్రాంచీలు ఉన్నట్లు తెలిపారు.విశాఖ మద్దిలపాలెం కళాభారతిలో ఈ నెల 28 న ఉదయం పదిగంటలనుంచి మధ్యాహ్నాం మూడుగంటలవరకు ఉచిత జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాఫ్ట్ వేర్ డెవలపర్ పోస్టులకు మాత్రమే మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేరొందిన పది జాతీయ అంతర్జాతీయ సంస్థల కోసం తాము స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని అందులో ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ లో ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి మూడు లక్షలనుంచి ఆరు లక్షలవరకు ప్యాకేజీ ఉంటుందన్నారు. బీటెక్,ఎంసీఏ, ఎమ్మెస్సీ, బీఎస్సీ కంప్యూటర్స్ అభ్యర్థులు కనీసం 55 శాతం ఉతీర్ణత ఉన్నవారు హాజరు కావచ్చన్నారు.

తాజాగా ఉతీర్ణులైన వారికి మరిన్ని అవకాశాలు ఉంటాయని అర్హులు తమ జాబ్ మేళాలో పాల్గొని సదవకాశాన్ని వినియోగించుకోవాలని కళ్యాణ్ ప్రధాని కోరారు.అనంతరం జాబ్ మేళా గోడపత్రికను విడుదల చేసారు.ఈ సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ చిన్నా,డాక్టర్ రంగనాధ రాయ్ పాల్గొన్నారు.

# పీఎంపీ కాకినాడ సిటీ అధ్యక్షునిగా

## చీకురుమిల్లి ఏడుకొండలు

కాకినాడ (విజయభాను న్యూస్) : ది పీఎంపీ అసోసియేషన్ కాకినాడ సిటీ అధ్యక్షునిగా చీకురుమిల్లి ఏడుకొండలు ఎ ం వి క య వ్యా ర ం . అ సో ని యే ం ష న్ సర్వసభ్యసమావేశం, నూతన కార్యవర్గ ఎన్నికలు పీఎంపీ జిల్లా అధ్యక్షులు గంగు మళ్ళ రాంబాబు అధ్యక్షతన స్థానిక ఆర్ఎల్ గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగాయి. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా చీకురుమిల్లి ఏడుకొండలు, కార్యదర్శిగా కొపనాతి శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎంవీ.రవి కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగుమళ్ళ మాట్లాడుతూ పీఎంపీ సభ్యులు ఐకమత్యంగా మెలగాలని, ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన కల్గి పేదప్రజలకు వైద్య సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యసలహాదారు కేఎస్ఎన్ బాబు, జిల్లా కార్యదర్శి బళ్ళా శ్రీనివాసరావు, సూర్య నారాయణ మూర్తి,కె తాతారావు, వందమంది సభ్యులు హాజరయ్యారు.

# మాదకద్రవ్యాల పై అవగాహనా కార్యక్రమం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఈ నెల 26 సందర్భంగా శనివారం తగరపువలసలో గల బాసర డిగ్రీ కాలేజ్ విద్యార్థుల కు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్ధాలు మీద. అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అలాగే వాటి నేరాలకు వేసే శిక్షలును వివరించారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్. వి. రామకృష్ణ, ఎస్ ఐ డి. పద్మావతి మరియు సిబ్బంది మరియు భీమునిపట్నం కి చెందిన పవర్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్, సభ్యులు మరియు ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహా ప్రదర్శన జయప్రదం చేయండి



గాజువాక (విజయభాను న్యూస్ ): ఉక్కు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించి, 500 రోజులు పూర్తయిన సందర్భంగా ఆదివారం నిర్వహించనున్న మహా ప్రదర్శనను జయప్రద చేయాలని జిల్లా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం పిలుపునిచ్చారు. శనివారం హెచ్ పి సి ఎల్ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో కార్మికనాయకులు భోగవిల్లి నాగభూషణం మాట్లాడారు. ముందుగా మహాప్రదర్శన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్మాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఉక్కు కార్మిక సంఘాలు రిలే నిరాహార దీక్ష ప్రారంభించి, 500 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి దొండపర్తి, రైల్వే డి ఆర్ ఎం ఆఫీస్ వద్దనుండి ఆర్ టి సి కాంప్లెక్స్ మీదుగా జి వి ఎం సి ఆఫీస్ ఎదురుగా మహాత్మా గాంధీ విగ్రహ ఆవరణ వరకు వేలాది మంది కార్మికులతో ఊరేగింపుగా వెళ్లి , అనంతరం అన్ని కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులతో బహిరంగ సభ జరుగనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ నాయకులు యెదురు నర్సింగ్ యాదవ్, టి ఎన్ టి యు సి నాయకులు దేవర అప్పలరాజు, సి ఐ టి యు నాయకులు మూర్తి , అధిక సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ కు ధన్యవాదాలు తెలిపిన వైసీపీ నేతలు

చోడవరం (విజయభాను న్యూస్) : వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు, పాత బకాయిలు 7 కోట్ల 62 లక్షలు విడుదల చేసిన, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు జిల్లా మంత్రులకి, గౌరవ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఎమ్. డి మరియు రైతాంగం అంతా పాల్గొని ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.




# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన
## రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన బీసీల బాంధవుడు ఆర్.కృష్ణయ్య

- ఆంధ్ర యూనివర్సిటీలో బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు కార్యక్రమం
- బీసీల అభివృద్ధికి పాటు పడిన వ్యక్తి కృష్ణయ్య : ఏయూ ప్రొఫెసర్ కృష్ణ మోహన్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బీసీల బాంధవుడు ఆర్ కృష్ణయ్యను రాజ్యసభ కు పంపి గౌరవించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి బీసీ సంక్షేమ సంఘం కృతజ్ఞతలు తెలిపింది. రాజ్యసభ సభ్యునిగా ఆర్ కృష్ణయ్య శుక్రవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీలో బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణ మోహన్ పాల్గొని కేక్ కట్ చేసి బీసీలకు ఈ రోజు శుభదినమని వ్యాఖ్యా నించారు. బీసీ ల అభివృద్ధికోసం గత నలభై ఏళ్లుగా ఎన్నో పోరాటాలు చేసి బీసీలకు రిజర్వేషన్ ల పెంపుదల, హాస్టల్ ఛార్జీల పెంపుదల, ఉద్యోగావకాశాలు సాధించిన ఘనత కృష్ణయ్యదని కొనియాడారు. జాతీయ స్థాయిలో బీసీలు మరింత అభివృద్ధి సాధించేందుకు పార్లమెంటులో బీసీ సమస్యలపై గళం వినిపించేలా రాజ్యసభ సభ్యత్వం కల్పించిన జగన్మోహన్రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటీ బీసీ లైజైనింగ్ ఆఫీసర్ ప్రొఫెసర్ విశ్వనాథం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏయూ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గొలగాని రవికుమార్, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షుడు పీతాని ప్రసాద్,ప్రొఫెసర్ సీవీ నాయుడు, ఎమ్.ఉపేంద్రనాయుడు,మల్లిడు రాంబాబు, డాక్టర్ అన్నాజీంావు,లక్ష్మణ, దంతేశ పట్నాయక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో జనం గుండెల్లో సీఎం జగనన్న
## మంత్రి గుడివాడ అమర్నాథ్



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : అభివృద్ధి , సంక్షేమ పథకాలతో జనం గుండెల్లో గూడు కట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో గల లేపాక్షి కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశం యు.సుకుమార వర్మ అద్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా యలమంచిలి ఎమ్ఎల్ఏ యు.వి. రమణమూర్తి రాజు, అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతి , వైసిపి జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, ఆడారి ఆనంద్, చొక్కాకుల వెంకటరావు హాజరైయ్యారు . ప్లీనరీ సమావేశంతో వైసిపిలో నూతనోత్సాహం వచ్చిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటిసీలు సర్పంచ్లు, ఎమ్పిటిసిలు, నాయకులు, కార్య కర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 28 న కళాభారతిలో
## నిరుద్యోగ యువతకు ఉచిత జాబ్ మేళా

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖలో తమ బ్రాంచీని ప్రారంభిస్తున్న సందర్భంగా విశాఖ నిరుద్యోగ యువతకు ఉచిత జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్యాకెట్ ప్రెప్ సంస్థ విశాఖబ్రాంచ్ హెడ్ కళ్యాణ్ ప్రధాని తెలిపారు.విశాఖలో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ విభాగాల్లో పేరొందిన తమ సంస్థ హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుందన్నారు.

తిరుపతి,విజయవాడ లో కూడా తమ బ్రాంచీలు ఉన్నట్లు తెలిపారు.విశాఖ మద్దిలపాలెం కళాభారతిలో ఈ నెల 28 న ఉదయం పదిగంటలనుంచి మధ్యాహ్నం మూడుగంటల వరకు ఉచిత జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాఫ్ట్ వేర్ డెవలపర్ పోస్టులకు మాత్రమే మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేరొందిన పది జాతీయ అంతర్జాతీయ సంస్థల కోసం తాము స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని అందులో ఎంపికైన అభ్యర్థు లకు హైదరాబాద్ లో ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి మూడు లక్షలనుంచి ఆరు లక్షలవరకు ప్యాకేజీ ఉంటుందన్నారు. బీటెక్,ఎంసీఏ, ఎమ్మెస్సీ, బీఎస్సీ కంప్యూటర్స్ అభ్యర్థులు కనీసం 55 శాతం ఉతీర్ణత ఉన్నవారు హాజరు కావచ్చన్నారు. తాజాగా ఉతీర్ణులైన వారికి మరిన్ని అవకాశాలు ఉంటాయని అర్హులు తమ జాబ్ మేళాలో పాల్గొని సదవకాశాన్ని వినియోగిం చుకోవాలని కళ్యాణ్ ప్రధాని కోరారు.అనంతరం జాబ్ మేళా గోడపత్రికను విడుదల చేసారు.ఈ సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ చిన్నా,డాక్టర్ రంగనాధ రాయ్ పాల్గొన్నారు.

# ఈనెల 30 లోపు హిందీ పరీక్షలకు ఫీజులు చెల్లించాలి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : విజయభాను న్యూస్ దక్షిణ భారత హిందీ ప్రచారసభ చెన్నై ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందీ పరీక్షలుకు ఈనెల 30 లోపు ఫీజులు చెల్లించాలనీ ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 10,11 తేదీలలో నిర్ణీత పరీక్షాకేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతాయనీ చెప్పారు. భీమునిపట్నం నెహ్రూ నగరపాలకసంస్థ కేంద్రం లో కూడా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# సీఎంను కలిసిన ఆడారి ఆనంద్



విశాఖ డెయిరీ వైస్ చైర్మన్, అనకాపల్లి పార్లమెంటరీ వైసీపీ నేత ఆడారి ఆనంద్ కుమార్, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా యమంచిలి మునిసి పాలిటీ పరిధిలో జరుగు తున్న అభివృద్ధి పనులు, మున్ముందు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సీఎంతో చర్చించారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం కావాలి

**పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి 'బండారు' పిలుపు**



పరవాడ (విజయభాను న్యూస్) : తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదును అంతా త్వరితగతిన చేపట్టా లని మాజీ మంత్రి బండారు సత్యనారా యణమూర్తి పిలుపు నిచ్చారు. మండలంలోని వెన్నెలపాలెంలో ఏర్పాటైన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.

పార్టీ సభ్యత్వం పొందిన వారికి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా ఉంటుందన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో చేపట్టాలని సూచించారు. వైసీపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ వెళ్లి కార్య కర్తలు విస్తృతంగా వివరించాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, నాయ కులు అట్టా సన్యాసి అప్పారావు, వియ్యపు చిన్నా, రొంగలి గోపాల కృష్ణ, గొర్లి కనకారావు, పైలా వరలక్ష్మి, ఇందల కొండలరావు, బొండా తాతా రావు, పైలా చినఅక్కునాయుడు, నగిరెడ్డి చిన్నా రావు, కూండ్రపు మధు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి క్రీడాకారుడు విజయం సాధించి
## దేశం గర్వపడేలా చేయాలి
**- అరవింద్ కేజ్రీవాల్**



"ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీలో, ఆటగాళ్లకు వారి సంబంధిత క్రీడలైన కబడ్డీలో బిఎ, రెజ్లింగ్‌లో బిఎ మరియు క్రికెట్‌లో బిఎ వంటి డిగ్రీలు అందించబడతాయి. ఇది వారు పని చేయాలను కుంటే ఉద్యోగాలు పొందడంలో సహాయపడుతుంది" అని కేజ్రీవాల్ చెప్పారు. ప్రతి క్రీడాకారుడు విజయం సాధించి దేశం గర్వపడేలా చేయాలని తాను కోరుకుంటున్నానని కేజ్రీవాల్ అన్నారు.మిషన్ ఎక్సలెన్స్ పథకం కింద శు క్రవారం అరవై మంది క్రీడాకారులకు రూ.9.5 కోట్ల ఆర్థిక సహాయం అందిం చినట్లు తెలిపారు.ఢిల్లీలోని అత్యున్నత స్థాయి క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించేందుకు కేజ్రీవాల్ ప్రభుత్వం 2018లో "మిషన్ ఎక్సలెన్స్" పథకాన్ని అమలు చేసింది.

# జూలై 8న 'హ్యాపీ బర్త్ డే' విడుదల




లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో నటిస్తున్న ''హ్యాపీ బర్త్ డే'' చిత్రాన్ని మత్తువదలరా ఫేమ్, దర్శకుడు రితేష్ రానా రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి నిర్మిస్తుంది. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రి), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ థ్రిల్లింగ్ ఎంటర్ టైనర్ మూవీ అనుకున్న తేదీకి వారం ముందుగానే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ముందుగా ''హ్యాపీ బర్త్ డే'' సినిమా జూలై 15న విడుదల చేయాలని అనుకున్నారు. అయితే తాజాగా చిత్ర రిలీజ్ డేట్ ను జూలై 8కి మార్చారు. ప్రపంచవ్యాప్తంగా హ్యాపీ బర్త్ డే సినిమా జూలై 8న విడుదల కాబోతున్నది.ఈ సినిమాలో నరేష్ ఆగస్త్య, సత్య, వెన్నెల కిషోర్, గుండు సుదర్శన్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్ వైవిధ్యంగా ఉండి ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. ఒక్కొక్కటిగా రివీల్ చేస్తున్న లీడ్ క్యారెక్టర్స్ కూడా సరికొత్తగా ఉండి ఆకట్టుకుంటున్నాయి.

# 'వేయ్ దరువెయ్'



హీరో సాయి రామ్ శంకర్, యషా శివకుమార్ జంటగా నవీన్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం వేయ్ దరువెయ్. శంకర్ పిక్చర్స్ సమర్పణలో సాయి తేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దేవరాజ్ పొత్తూరు నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన హీరో శర్వానంద్ హీరో, హీరోయిన్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టగా, హీరో అల్లరి నరేష్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. హీరో విశ్వక్ సేన్ గౌరవ దర్శకత్వం వహించారు. 'బంపర్ ఆఫర్' తర్వాత అలాంటి బాడీ లాంగ్వేజ్ ఉన్న కథ దొరకడంతో తాను ఈ సినిమా చేయడానికి సిద్ధమైనట్లు హీరో సాయి అన్నారు. లవ్, యాక్షన్, సెంటిమెంట్ ఉన్న ఈ సినిమాలో కాశీ గారు ఫాదర్ క్యారెక్టర్ చేస్తున్నారు. పోసాని, సప్తగిరి కామెడీ ఆర్టిస్టులు ఉన్నారు.

'స్వాతిముత్యం' ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్..

# ఆకట్టుకుంటున్న వర్ష బొల్లమ్మ డైలాగ్!




టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్‌లలో బెల్లంకొండ సురేష్ ఒకడు. ఎన్నో సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించి ఇండస్ట్రీలో టాప్ ప్రొడ్యూసర్‌గా కొనసాగుతున్నాడు. ఇక ఈయన పెద్ద కొడుకు శ్రీనివాస్ బెల్లంకొండ హీరోగా టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం శ్రీనివాస్ హిందీలో 'ఛత్రపతి' హిందీ రీమేక్‌లో నటిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రానికి వి.వి.వినాయక్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇదిలా ఉంటే సురేష్ చిన్న కొడుకు, శ్రీనివాస్ తమ్ముడు సాయి గణేష్ 'స్వాతి ముత్యం' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్నాడు. షూటింగ్ చివరిదశలో ఉన్న ఈ చిత్రాన్ని లక్ష్మణ్ కే కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు.'నీ చారెడు కళ్ళే' అంటూ సాగే మెలోడియస్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ ప్రోమోలో 'నేను కాల్ లిఫ్ట్ చేయక పోతే పక్కనే ఎవరో ఉన్నట్టు.. కాల్ చేస్తే నేను హలో అనే వరకు నువ్ హలో అనకు' అంటూ వర్షా చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటుంది.

ఫుల్ సాంగ్ జూన్ 27న విడుదల కానుంది. మహతి స్వర సాగర్ స్వర పరిచిన ఈ పాటను ఆర్మాన్ మాలిక్ ఆలపించాడు. కేకే సాహిత్యం అందించాడు. లవ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైనమెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. 'మిడిల్ క్లాస్ మెలోడీస్' ఫేం వర్ష బొల్లమ్మ హీరోయిన్‌గా నటిస్తుంది.

# సూర్య దంపతులకు సాయి పల్లవి కృత్ఞతలు



విరాటపర్వం సినిమాతో ఇటీవలే తెలుగు ప్రేక్షకులను పలకరించిన సాయి పల్లవి, మరో ఫిమేల్ సెంట్రిక్ మూవీలో నటిస్తుంది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో రూపొందుతున్న ఈ మూవీకి గౌతమ్ రామచంద్రన్ దర్శకత్వం వహించారు. బ్లాక్ జీని అండ్ మై లెఫ్ట్ ఫుట్ ప్రొడక్షన్ బ్యానర్లపై రవిచంద్రన్ రామచంద్రన్, ఐశ్వర్య, థామస్ జార్జ్, గౌతమ్ రామచంద్రన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి గోవింద్ వసంత్ సంగీతం అందించారు.

2డి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో గార్గి సినిమాను తమిళంలో సమర్పించేందుకు స్టార్ పెయిర్ సూర్య, జ్యోతిక ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా సూర్య ప్రేక్షకులకు తెలియచేసారు. కొన్ని పాత్రలు మన మైండ్ లో తిష్ట వేసుకుని కూర్చుంటాయి. కొత్త ఆలోచనలు, క్రియేటివ్ రైటింగ్ కు మంచి గుర్తింపు తప్పక లభించాలి. గార్గి మీ అందరికి నచ్చుతుందని ఆశిస్తున్నా... అని ట్వీట్ చేసారు. ఈ ట్వీట్ కు సాయి పల్లవి రిప్లై ఇస్తూ ... సూర్య, జ్యోతికలకు కృతజ్ఞతలు తెలిపింది.

# మానవీయ కథతో అరి



అనసూయ

ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'అరి'. జయశంకర్ దర్శకుడు. శేషు మారంరెడ్డి, శ్రీనివాస్ రామిరెడ్డి నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ చిత్ర టైటిల్ లోగోను హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. దర్శకుడు జయశంకర్ చిత్ర విశేషాలు తెలియజేస్తూ ''అరి' అనేది సంస్కృత పదం. శత్రువు అని అర్థం వస్తుంది.

ఈ టైటిల్ ఎందుకు పెట్టామో సినిమా చూస్తే తెలుస్తుంది. కరోనా సమయంలో ఎన్నో కష్టాల కోర్చి ఈ సినిమా పూర్తిచేశాం. అనూప్‌రూబెన్స్ మంచి ట్యూన్స్ ఇచ్చారు' అని చెప్పారు. 'కథ చెప్పినప్పుడే చాలా ఆసక్తిగా అనిపించింది. ఈ చిత్రంలో మానవీయ అంశాలతో పాటు వినోదం కూడా ఉంటుంది.మనుషులు ఎలా బతకకూడదనే అంశాన్ని వినోదాత్మకంగా చూపించారు' అని అనసూయ చెప్పింది. ఇండస్ట్రీలోని ప్రతిభావంతుల్ని గుర్తించి అవకాశాలు ఇచ్చే లక్ష్యంతో ఈ బ్యానర్‌ను స్థాపించామని ..చక్కటి సామాజిక సందేశం ఉన్న కథాంశమిదని నిర్మాతలు పేర్కొన్నారు. సాయికుమార్, వైవా హర్ష, శుభలేఖ సుధాకర్, సురభి శ్రీనివాస్ రెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనూప్‌రూబెన్స్, సాహిత్యం: వనమాలి, రచన-దర్శకత్వం: జయశంకర్.

# పవన్ ను తప్పించేసి విజయ్‌ను లైన్లో పెట్టిన బుట్టబొమ్మ!



అల్రెడీ కమిటైన ప్రాజెక్టులు, పొలిటికల్ కమిట్మెంట్స్ వల్ల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించాల్సిన భవదీయుడు భగత్ సింగ్ సినిమా ఆలస్యం అవుతుందన్న విషయం అందరికి తెలిసిందే. డాషింగ్ డైరెక్టర్ హరీష్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో అధికారికంగా ప్రకటించబడిన ఈ చిత్రం అప్పటి నుండి సైలెంట్ గా ఉంది. పవన్ రాక కోసం హరీష్ పడిగాపులు కాస్తున్నాడు. ఈ విషయం పక్కన పెడితే, ఈ సినిమాలో హీరోయిన్ గా పూజాహెగ్డే నటిస్తుందని మేకర్స్ గతంలోనే ప్రకటించారు కానీ ఆమెకు ఎలాంటి అడ్వాన్స్ ఇవ్వలేదంట. ఈ సినిమాపై నెలకొన్న సందిగ్ధతతో ఆగస్టునెల డేట్స్ ను ఈ సినిమా కోసం కేటాయించిన పూజా ఇప్పుడా డేట్స్ ను మరో సినిమా కోసం ఉపయోగించబోతున్నట్టు తెలుస్తుంది. త్రివిక్రమ్ - మహేష్ కాంబోలో వచ్చే నెల నుండి సెట్స్ పైకి వెళ్ళబోతున్న సినిమా కోసం కానీ, పూరి జగన్నాధ్ - విజయ్ దేవరకొండ కాంబోలో రాబోతున్న రెండో సినిమా ''జెజిఎం కానీ ఈ డేట్స్ ను వాడాలని పూజా ఆలోచిస్తుందట. పవన్ తో బుట్టబొమ్మ జతకడితే చూడాలనుకునే ప్రేక్షకులు ఇంకొన్నాళ్ళు ఆగాల్సిందే.

# హృదయాల్ని హత్తుకుంటున్న 'సీతారామం' టీజర్ ...



అందాల రాక్షసి ఫేమ్ హను రాఘవపూడి డైరెక్షన్లో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న చిత్రం ''సీతారామం''. ఇందులో బాలీవుడ్ యంగ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, నేషనల్ క్రష్ రష్మిక మండన్నా కీరోల్ ప్లే చేస్తుంది. మలయాళ, తెలుగు, తమిళ భాషలలో ఆగస్టు 5వ తేదీన విడుదలవబోతున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా టీజర్ రిలీజ్ అయ్యింది.సరిహద్దుల్లో కాపలా కాసే రామ్ కు ఎవరు లేరని తెలిసిన సీత, తన భార్యానంటూ రామ్ కు ఉత్తరాలు రాస్తూ ఉంటుంది. ఏకాకిగా ఇన్నాళ్లు జీవితం గడిపిన రామ్ కు సీత ఉత్తరాలు ఊరటనిస్తాయి. టీజర్ ఆద్యంతం మంచి ఫీల్ నిచ్చింది. శేఖర్ చంద్ర అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సన్నివేశాలను వేరే లెవెల్ కు తీసుకెళుతుంది. ఈ లవ్ ఎంటర్టైనర్ కు మ్యూజిక్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కాశ్మీరీ ముస్లిం యువతి పాత్రను పోషిస్తున్న రష్మిక సీతారాముల్ని ఎలా కలిపింది అనే కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమాస్ బ్యానర్ పై అశ్వినీదత్, ప్రియాంక దత్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో సుమంత్, ప్రకాష్ రాజ్, గౌతమ్ మీనన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# శ్రీలంకపై రెండో టీ20 గెలిచిన భారత్




దంబుల్లా: మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన రెండో టీ20లో శ్రీలంక మహిళ జట్టుపై భారత్ మహిళ జట్టు గెలిచింది. 126 పరుగల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి హర్మన్ సేన చేదించింది. భారత ఓపెనర్లు స్మృతిమందన 39, షఫాలీ వర్మ 17, సబ్బినేని మేఘన 17, జెమిమా రోడ్రిగ్స్ 3, యాస్తిక భాటియా 13, దీప్తి శర్మ 5, హర్మన్‌ప్రీత్ కౌర్ 31 పరుగులు చేశారు. శ్రీలంక బౌలింగ్‌లో రణసింఘే 2 , ఇనోకా రణవీర 2, సుగంధిక కమారి 1 వికెట్ తీశారు. తోలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకకు శుభారంభమే లభించింది. ఓపెనర్లు విష్మి గుణరత్నె -కెప్టెన్ చమరి అటపట్టుతో కలిసి తొలి వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. విష్మి 50 బంతుల్లో 6 ఫోర్లతో 45 పరుగులు చేయగా, చమరి అటపట్టు 41 బంతుల్లో 7 ఫోర్లు, సిక్సర్‌తో 43 పరుగులు చేసింది. వీరిద్దరూ అవుటయ్యాక బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలిపోయింది. ఆ తర్వాత ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. మాధవి (9), కవిష దిల్హారి (2), నీలాక్షి డి సిల్వ (1), హాసిని పెరీరా (0), రణసింఘే (5), అనుష్క (8, నాటౌట్), సుగంధిక కమారి (1, నాటౌట్) క్రీజులోకి వచ్చినట్టే వచ్చి వెనుదిరిగారు. దీంతో 20 ఓవర్లు ముగిసే సరికి శ్రీలంక ఏడు వికెట్లు కోల్పోయి 125 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ రెండు వికెట్లు తీసుకోగా, రేణుక సింగ్, రాధా యాదవ్, పూజా వస్త్రాకర్, హర్మన్‌ప్రీత్ కౌర్ చెరో వికెట్ తీసుకున్నారు.

# డిప్యూటీ కలెక్టర్‌గా జ్యోతి సురేఖ



మహిళా ఆర్చర్, అర్జున అవార్డు గ్రహీత, తెలుగు తేజం వెన్నం జ్యోతి సురేఖకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం కల్పించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసు కుంది. విజయవాడకు చెందిన వెన్నం జ్యోతి సురేఖ ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక ఈవెంట్లలో స్వర్ణ, రజత పతకాలు గెలిచింది. అమెరికాలో జరిగిన ప్రపంచ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో కాంపౌండ్ విభాగంలో మూడు రజత పతకాలు సాధించి సత్తా చాటింది. అదే విధంగా.. లాన్‌కాస్టర్ క్లాసిక్ అంతర్జాతీయ ఇండోర్ ఆర్చరీ టోర్నమెంట్‌లో పసిడి పతకం సొంతం చేసుకుంది. తద్వారా అంతర్జాతీయ ఇండోర్ టోర్నీలో విజేతగా నిలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా జ్యోతి సురేఖ ఘనత సాధించింది.

# ఆగస్టు 11న విక్రమ్ 'కోబ్రా'



టాలీవుడ్ హీరో విక్రమ్ తాజాగా నటించిన చిత్రం 'కోబ్రా' స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో విక్రమ్‌కు జోడిగా శ్రీనిధి శెట్టి నటిస్తున్నారు. సెవెన్ స్క్రీన్ స్టూడియోజ్ పతాకంపై ఎస్ఎస్ లలిత్‌కుమార్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఆగస్టు 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు నిర్మాణ సంస్థ ట్విట్టర్ వేదికగా తెలిపింది.

# ఘనంగా ప్రారంభమైన 7వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్




మధురవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్,విశాఖ డిస్ట్రిక్ట్ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7వ జూనియర్ ఇంటర్ డిస్టిక్ బాలబాలికల బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్-2022 గీతం యూనివర్సిటీ శ్రీకోడి రామమూర్తి క్రీడాప్రాంగణంలో ప్రారంభమయ్యాయి.4రోజులు పాటు నిర్వహించే ఈ బాస్కెట్ బాల్ పోటీలలో రాష్ట్రంలో గల13 జిల్లాల నుంచి సుమారు 20 మంది బాస్కెట్ బాల్ కోచ్ లు హాజరయ్యారు. సుమారు 500 మంది బాస్కెట్బాల్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.ఎస్ కె మహంతి. రిజినల్ లేబర్ కమిషనర్, ఎం రవీంద్రనాథ్.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.ఎం/ఎన్.ఎస్, అరుణ్ కార్తీక్.డైరెక్టర్ స్పోర్ట్స్ గీతం యూనివర్సిటీ, టి.ఎస్. ఆర్.ప్రసాద్,రిటైర్డ్ అడిషనల్ ఎస్.పి,చైర్మన్ వీ.డి.బి.ఏ., జి చక్రవర్తి.సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ బాస్కెట్బాల్ అసోసియేషన్, హనుమంతరావు వైస్ ప్రెసిడెంట్ వి.డి.బి.ఏ, జి భూషనరావు.సెక్రటరీ వి.డి.బి.ఏ, ఆర్ రేవతి ట్రెజరర్ ఏ.పీ.బి.ఎ., తిమ్మారెడ్డి.విశాఖ వ్యాలీ స్కూల్ కరస్పాండెంట్, వి.ఎస్.వర్మ ఈ,ఎస్,ఎస్,ఏ,అర్.స్టీల్స్.

ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు.

ఈ పోటీలకు ఎస్ కె మహంతి. రిజినల్ లేబర్ కమిషనర్ పర్యవేక్షకునిగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ..క్రీడల వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరివర్తన వస్తుందని, రాష్ట్రస్థాయి జాతీయస్థాయి గుర్తింపుతో పాటు మంచి భవిష్యత్తు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు.

విశాఖ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ అధ్యక్షులు సునీల్ మహంతి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసం వృద్ధి చెందుతుందన్నారు.పోటీలలో ముందుగా పురుషుల విభాగం నుండి విశాఖ..కడప జిల్లాలో క్రీడాకారులు పోటీపడ్డారు. అనంతరం మహిళల విభాగం నుండి శ్రీకాకుళం..చిత్తూరు జిల్లాల బాస్కెట్ బాల్ క్రీడాకారిణులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్.సునీల్ రెడ్డి,పి.జగదీష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి ఆదిమూలపు సురేశ్‌కి మరోసారి అస్వస్థత

**ఒంగోలు,** ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆదిమూలపు సురేశ్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఈ రోజు ఉదయపు నడకలో ఒక్కసారిగా కిందపడిపోయారు. మార్కాపురం లోని తన కళాశాలలో ఉదయం వాకింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగిందని కుటుంబసభ్యులు తెలిపారు.

దీంతో వైద్యులు వెంటనే కళాశాలకు చేరుకుని సురేశ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీలో హెచ్చుతగ్గుల వల్లే ఆయన కిందపడినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం కళాశాలలోనే మంత్రి సురేశ్ విశ్రాంతి తీసుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం మంత్రి సురేశ్ అస్వస్థతకు గురవ్వడంతో ఆస్పత్రిలో చేర్పించారు.

వైద్యులు యాంజియోగ్రామ్ పరీక్షలు నిర్వహించి స్టంట్ వేశారు. ఆ తర్వాత ఇంటికొచ్చిన సురేశ్ ఇప్పుడు మరోసారి అస్వస్థకు గురయ్యారు.

# దేశ రక్షణ, రైతులు, సైనికుల శ్రేయస్సును కాంక్షిస్తూ యజ్ఞం

**- హర్యానాలో విశాఖ శారదాపీఠంచే మహా క్రతువు**

**- 16 రోజులపాటు సాగనున్న యజ్ఞం**

**- గుంతి ధామ్‌లో ఏర్పాట్లపై చర్చించిన స్వాత్మానందేంద్ర స్వామి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : హర్యానా రాష్ట్రం గుంతిధామ్‌లో విశాఖ శ్రీ శారదాపీఠం మహా క్రతువును చేపడుతోంది. వేలాది మంది రుత్విక్కులతో నిర్వహించనున్న ఈ క్రతువుకు షోడశ దిన ప్రయుక్త అష్టోత్తర శత కుండాత్మక అప్రతిహత రుద్ర సహిత లక్ష చండీ మహాయజ్ఞంగా నామకరణం చేసారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 26వ తేదీ వరకు 16 రోజులపాటు మహాయజ్ఞం జరుగుతుంది. కురుక్షేత్ర సమీప గుంతి ధామ్ పరిసరాల్లో దీన్ని చేపడుతున్నారు. శనివారం గుంతి ధామ్‌ను సందర్శించిన విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఏర్పాట్లపై చర్చించారు. గుంతి వాలా మాత ఆశ్రమ్ ప్రతినిధులతో కలిసి యాగశాలకు ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి మాట్లాడుతూ దేశ రక్షణ, రైతులు, సైనికుల శ్రేయస్సును కాంక్షిస్తూ మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 35 ఎకరాల్లో ఈ మహా క్రతువును నిర్వహించదలచామని వివరించారు. ఇందులో 108 హోమ గుండాల కోసం ఐదెకరాల స్థలాన్ని కేటాయిస్తామని అన్నారు. ఆంధ్ర, తెలంగాణతో పాటు కర్నాటక, తమిళనాడు, కేరళ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్ము రాష్ట్రాలకు చెందిన 1497 మంది రుత్విక్కులు ఇందులో పాల్గొంటారని తెలిపారు. నిష్ణాతులైన ఇద్దరు యాగ బ్రహ్మల పర్యవేక్షణలో మహాయజ్ఞం కొనసాగుతుందని వివరించారు.



# ఇంటగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ.సి.సి.సి.)

## 7వ వార్షికోత్సవంలో పాల్గొన్న జివిఎంసి కమిషనర్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్మార్ట్ సిటీ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్షీశ తెలిపారు. శనివారం ఆయన మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలోని స్మార్ట్ సిటీలో భాగంగా ఇంటగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ.సి.సి.సి.) ఏడు సంవత్సరంలు అయిన సందర్భంగా "ఆజాది కా అమ్రిత్ మహోత్సవ్" భాగంగా "సాత్ వర్ష్ కా హర్ష్" కార్యక్రమం నందు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ సెంటర్ (సి.ఓ.సి) స్థాపించి 7 సంవత్సరంలు అయిన సందర్భంగా భారత దేశంలో 100 నగరాలలో ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా స్మార్ట్ సిటీ ద్వారా అమలయ్యే కార్యక్రమాలను ప్రజలకు, విద్యార్థులకు తెలియజేయడ మైనదని తెలిపారు. విద్యార్థులతో పాటు, మహిళా సంఘాల గ్రూపులు, ఈ కార్యక్రమంలో హాజరై స్మార్ట్ సిటీ ద్వారా నిర్వహించే పలు ప్రాజెక్టులైన మల్టీ లెవెల్ పార్క్, సోలార్, పవర్ ప్లాంట్, అల్ అబిలితీ పార్క్, ఉడా పార్క్, పలు స్కూళ్ళ అభివృద్ధి, పోల్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రచార కార్యక్రమాలు తదితర అంశాలతో వారికి క్షుణ్ణంగా చూపించడం జరిగిందని తెలిపారు.

# స్పందన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించండి

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సచివాలయల కార్యదర్శులకు సూచించారు. శనివారం ఆమె రెండవ జోన్, 8వ వార్డు పరిధిలోనిబుషికొండలో 82వ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలని, ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అభివృద్ధితోపాటు, సంక్షేమ పథకాలు సకాలంలో అందాలనే మంచి ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, దానిని నిర్వీర్యం చేయకుండా బాధ్యతగా కార్యదర్శులందరూ పనిచేయాలని ఆదేశించారు. ఎంతో ఆశతో పేద ప్రజలు మన వద్దకు వస్తారని, వారి అర్జీలను సకాలంలో పరిష్కరించి ఆదుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అందాల్సిన సంక్షేమ పథకం సకాలంలో అందేలా చూడాలని కార్యదర్శులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగులైన మీ అందరికీ ఉద్యోగాలు ఇచ్చిఉపాధి కల్పించాలని, మీరు కూడా అంతే బాధ్యతతో పనిచేసి రాష్ట్ర ంముఖ్యమంత్రికి, సచివాలయాల వ్యవస్థకు మంచి పేరు తేవాలని తెలిపారు.

# ప్రతి గడపకూ సంక్షేమం -అదే మా ధ్యేయం

**- శ్రీకాకుళం మండలం అలికాం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం**

**- సంక్షేమానికే కొత్త అర్థం చెప్పిన ముఖ్యమంత్రి - ఈ నెల 27న సీఎం సభకు తరలిరండి**

**- ఇంటివద్దనే పాలనను అందించేందుకు వాలంటీర్ వ్యవస్థ**

**- పారదర్శక పాలన కొరకు సచివాలయ వ్యవస్థ -రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు**



శ్రీకాకుళం: ప్రతి గడపకూ సంక్షేమం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, సంక్షేమానికి కొత్త అర్థం చెప్పిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం అలికాం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని గడప గడపనూ సందర్శించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిన తీరుపై ఆరా తీసారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలంతా ఆత్మ గౌరవంతో బ్రతికే విధంగా సంక్షేమ పథకాలు అమలుకు ప్రాధాన్యం ఇస్తున్నామని, గత ప్రభుత్వంతో పోల్చుకుని, ఈ ప్రభుత్వం పనితీరును బేరీజు వేయాలని అన్నారు. అంచనాలకు అనుగుణంగా పనిచేసేందుకు కృషిచేస్తున్నామని, తప్పులుంటే దిద్దుకుంటామని, అసత్య ప్రచారాలను మాత్రం నమ్మవద్దు అని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు హితవు పలికారు. గతంకన్నా భిన్నంగా పాలన అందించేందుకు, ముఖ్యంగా సంక్షేమ ఫలాలు అందరికీ అందేవిధంగా చేసేందుకు వాలంటీర్ , సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకమైన పాలనను అందిస్తున్నట్లు గుర్తుచేసారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు నిలువ నీడ కల్పిస్తూ, వారికి పింఛను అందిస్తున్నామని, ఈ విధంగా చేయడం వల్ల వారు బిడ్డల నుంచి నిరాదరణకు గురయినా ప్రభుత్వ భరోసాతో హాయిగా జీవించవచ్చని, ప్రస్తుతం వృద్ధాప్య పింఛను కింద రెండు వేల ఐదు వందల రూపాయలు చెల్లిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడేళ్లకు మీ ముందుకు గడప గడపకూ మన ప్రభుత్వం పేరిట ఏం చేశామో చెప్పేందుకు వచ్చామని, రానున్న కాలంలోనూ మరింత పారదర్శకంగా సమర్థనీయ ధోరణిలో పనిచేసేందుకు ఇదొక చక్కని అవకాశమని మంత్రి చెప్పారు. ఈ విధంగా చేయాలంటే దమ్మూ, ధైర్యం, నిజాయితీ కావాలని, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాలకు చెందిన ప్రతినిధులకే ఇది సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అందరూ అర్హులు కారని, నియమ నిబంధనల మేరకు అర్హతలను బట్టి వర్తిస్తుందని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజల కోరిక మేరకు భైరివానిపేటకు రహదారిని మంజూరుచేస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ నెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసి అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఆ కార్యక్రమానికి ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మండల పరిషత్ అధ్యక్షులు అంబటి నిర్మల శ్రీనివాస్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు రుప్పా దివ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట రమణ, తహశీల్దార్ కె.వెంకటరావు, అంబటి శ్రీనివాసరావు, చిట్టి జనార్ధన్ రావు, గోండు కృష్ణ, కొణార్క్ శ్రీనివాసరావు, అంధవరపు సంతోష్, చల్లా శ్రీనివాసరావు, సర్పంచులు, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com